# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.25-01-2019 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, — సెక్రటరీ,

విజయవాడ, తేది.17-01-2019. — విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/424- ది.03-11-2018 శనివారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/425- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/426- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వాహన ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించుటకు విజయవాడ నగరములో 20 పార్కింగ్ ప్రదేశముల నందు అత్యాధునిక టెక్నాలజీ వినియోగించి వాహనదారులకు సౌకర్యం కలుగజేయు స్మార్ట్ పార్కింగును ఏర్పాటు చేయుట కొరకు ది.18-09-2017న టెండరు నోటీసును ఈనాడు దినపత్రిక నందు ప్రచురించటమైనది. బిడ్ దారులకు అవగాహనా సమావేశమును (Pre-bid meeting) ది.03-10-2017న ఏర్పాటు చేసి స్మార్ట్ పార్కింగ్ గురించి సాంకేతిక అంశములు, ఆర్థిక అంశములు మరియు వసూలు చేయలవలసిన ఫీజులు అన్ని అంశములను వివరించటమైనది.

పైన తెలియజేయబడిన టెండరు నోటీసునకు స్పందించి ఈ క్రింద తెలియజేయబడిన 3 సంస్థలు తమ బిడ్ లను దాఖలు చేసినారు.

| Sl.No. | *Smart Parking India (P) Ltd.,* | | *Winsun Tech.* | | *Clean Swich India Pvt.Ltd.,* | |
|---|---|---|---|---|---|---|
| | Technically Secured Marks | Quoted lease rent per one year Rs. | Technically Secured Marks | Quoted lease rent per one year Rs. | Technically Secured Marks | Quoted lease rent per one year Rs. |
| 1 | 84 | 2,25,00,000 | 70 | 2,22,03,000 | 10 | 2,15,00,000 |

పైన తెలియచేయబడిన ప్రకారం విజయవాడ నగరములో పేర్కొనబడిన 20 పార్కింగ్ ప్రదేశముల (list enclosed) కొరకు ముగ్గురు బిడ్డర్ లు బిడ్ లు దాఖలు చేసినారు. అందలి

హెచ్చు మొత్తము కోట్ చేసిన స్మార్ట్ పార్కింగ్ ఇండియా (ప్రై) లిమిటెడ్ వారు సంవత్సరమునకు పార్కింగ్ ఫీజు వసూలు చేసుకొను లీజు నిమిత్తము రూ.2,25,00,000/-లు కోట్ చేసినారు. మరియు వారికి సాంకేతికముగా అత్యధికముగా 84 మార్కులు వచ్చినవి. పై వివరణ దృష్ట్యా స్మార్ట్ పార్కింగ్ ఇండియా (ప్రై) లిమిటెడ్ వారిని హెచ్చు బిడ్డర్ గా గుర్తించి వారి బిడ్ ను ఆమోదించుచూ, 2 సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించుచూ సంవత్సర అద్దె రూ.2,25,00,000/-లకు Letter of Acceptance ను సర్వీసు ప్రొవైడర్ వారికి జారీ చేయటమైనది. స్మార్ట్ పార్కింగ్ ఇండియా (ప్రై) లిమిటెడ్ వారు చెల్లించవలసిన సంవత్సర అద్దెలో కొంత భాగం రూ.1,20,00,000/-లు యాక్సిస్ బ్యాంకు లిమిటెడ్ డిమాండ్ డ్రాఫ్టు నెం.054895, ది.29-01-2018 ద్వారా చెల్లించినారు. సదరు పైకమును నగరపాలక సంస్థ నిధులకు జమ చేయటమైనది.

స్మార్ట్ పార్కింగ్ నిర్వాహకులు మొదటి మూడు గంటల పార్కింగ్ సమయమునకు పార్కింగ్ ఫీసు ద్విచక్ర వాహనములకు రూ.10/-లు, మూడు చక్ర వాహనములు అనగా ఆటోలకు రూ.20/-లు, నాలుగు చక్ర వాహనములకు రూ.30/-లు తదుపరి ప్రతి రెండు గంటలకు పైన తెలియచేయబడిన ఫీజుల క్రమము ననుసరించి రూ.10/-, రూ.15/-, రూ.20/-లు చొప్పున వాహనదారుల నుండి సర్వీసు ప్రొవైడర్ వసూలు చేసుకొనుటకు అనుమతి మంజూరు కోరటమైనది.

సదరు పార్కింగ్ ప్రదేశములో నిర్వహణకు అయ్యే వ్యయం మొత్తం వారే భరించవలయునని మరియు స్మార్ట్ పార్కింగ్ ను 20 పార్కింగ్ ప్రదేశములందు అమలుపరచుటకు సర్వీసు ప్రొవైడర్ అయిన స్మార్ట్ పార్కింగ్ ఇండియా (ప్రై) లిమిటెడ్ వారి వద్ద నుండి బాలన్స్ వార్షిక అద్దె రూ.1,05,00,000/-లు వసూలు చేసిన తదుపరి సదరు 20 పార్కింగ్ ప్రదేశములను అప్పగించుటకు మరియు వారితో లీజు అగ్రిమెంటు చేసుకొనుటకు పైన తెలియజేయబండిన విషయములలో నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు చూచన చదవటమైనది.

(Rc.N2-111676/2017)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.9, తేది.11-04-2018 నుండి వాయిదా వేయడమైనది.)***

4/427- హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 98వ సెక్షను ననుసరించి, విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానము నెం.214, తేది.13-12-2017 ద్వారా ఈ క్రింది పేర్కొన్న 11 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయటమైనది.

1) ఆర్థిక, ఆడిట్ ప్రత్యేక కమిటి
2) సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటి
3) మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటి
4) విద్య, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటి
5) పారిశుద్ధ్య, ఆరోగ్య ప్రత్యేక కమిటి
6) క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటి
7) మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటి

8) రోడ్లు, డ్రెయిన్లు, వంతెనలు, ఫ్లై-ఓవర్లు, భవనాల ప్రత్యేక కమిటి

9) లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటి

10) మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటి

11) ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటి

HMC చట్టములో నిర్దేశించిన 98వ సెక్షన్ లోని సబ్-సెక్షన్ (4) ప్రకారము పై ప్రత్యేక కమిటీలలోని సభ్యులను ది.17-01-2018 నుండి ది.24-01-2018 వరకు ఒకరిని ఛైర్మన్ గాను మరియొకరిని డిప్యూటీ ఛైర్మన్ గాను ఎన్నుకొనుట జరిగినది. దరిమిలా అప్పటి నుండి ప్రత్యేక కమిటీలు కొనసాగుచున్నవి. ప్రత్యేక కమిటీల యొక్క కాల పరిమితి ఒక సంవత్సర కాలము మాత్రమే నిర్దేశించబడినది. కనుక, సదరు ప్రస్తుత ప్రత్యేక కమిటీల కాల పరిమితి ది.23-01-2019తో ముగియుచున్నది. కనుక, క్రొత్తగా మరలా స్పెషల్ కమిటీలను ఏర్పాటు చేయవలసియున్నది. కావున, పైన తెల్పిన ప్రత్యేక కమిటీలను ది.24-01-2019 నుండి మరొక సంవత్సరకాలము పాటు పునరుద్దరించు విషయముపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కోరుతూ వచ్చిన ఆఫీసు వారి సూచన చదవటమైనది. (Rc.M1-152735/2015)

5/428- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వీధి దీపముల విభాగమునకు సంబంధించిన మూడు సర్కిల్ లలో (AE-1, 2 & 3) గల సర్వీసబుల్ మరియు పాత ఎలక్ట్రికల్ మెటీరియల్స్ ను విజయవాడ నగరపాలక సంస్థ వారిచే ఈ క్రింది పట్టికలో నిర్ణయించబడిన రేట్ల ప్రకారము ఈ – ఆక్షన్ పద్ధతి ద్వారా వేలము వేయవలసినదిగా MSTC, విజయవాడ వారిని కోరడమైనది.

ఇందుపై సూచిక-3 & 4 ప్రకారము MSTC, విజయవాడ వారు నిర్వహించిన ఈ – ఆక్షన్ నందు సర్వీసబుల్ అన్-సర్వీసబుల్ పాత ఎలక్ట్రికల్ మెటీరియల్స్ కు వేలము ప్రక్రియ ఈ క్రింది విధముగా నిర్వహించినారు.

| లాట్ నెం. | ఎలక్ట్రికల్ ఐటమ్స్ | హెచ్చు పాట దారులు | సర్వీసుబుల్ ఎలక్ట్రికల్ మెటిరియాల్స్ | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | Qty | రేటు | VMC వారిచే నిర్ణయించబడిన అంచనా విలువ రూ. | MSTC వారి ఆక్షన్ నందు హెచ్చు పాట దారుల విలువ రూ. | GST (12%) | మొత్తము | అంచనా విలువ కన్నా తక్కువ రూ . |
| 1 | 40 W ట్యూబ్ లైట్ ఫిక్చర్స్ | సదరన్ మెటల్స్ | 11800 | 300 | 3540000 | 505012 | 60601 | 565613 | 3034988 |
| 2 | 70 W S.V లాంప్ ఫిక్చర్స్ | లక్ష్మి మెటల్ ఇండస్ట్రీస్ | 1250 | 850 | 1062500 | 320000 | 38400 | 358400 | 742500 |
| 3 | 140 W కాస్మో పోలీస్ ఫిక్చర్స్ | సదరన్ మెటల్స్ | 190 | 850 | 161500 | 101001 | 12120 | 113121 | 60499 |
| 4 | 150 W S.V.లాంప్ ఫిక్చర్స్ | సదరన్ మెటల్స్ | 4870 | 1000 | 4870000 | 2000001 | 240000 | 2240001 | 2869999 |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **5** | 250 W S.V. లాంప్ పిక్సర్స్ | సదరన్ మెటల్స్ | 2355 | 1500 | 3532500 | 1362501 | 163500 | 1526001 | 2169999 |
| **6** | 2 x 400 W S.V. లాంప్ పిక్సర్స్ | సదరన్ మెటల్స్ | 200 | 3000 | 600000 | 251556 | 30187 | 281743 | 348444 |
| | **TOTAL** | | **20665** | | **13766500.00** | **4540071.00** | **544808** | **5084879.00** | **9226429.00** |

| **లాట్ నెం.** | **ఎలక్ట్రికల్ ఐటమ్స్** | **హెచ్చు పాట దారులు** | **అన్ సర్వీసుబుల్ – ఎలక్ట్రికల్ మెటిరియాల్స్** | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | **Qty** | **రేటు** | **VMC వారిచే** నిర్ణయించబడిన **అంచనా** విలువ రూ. | **MSTC వారి ఆక్షన్ నందు** హెచ్చు పాట దారుల విలువ రూ. | **GST (12%)** | మొత్తము | అంచనా విలువ కన్నా తక్కువ రూ. |
| **1** | 40 W ట్యూబ్ లైట్ పిక్సర్స్ | లక్ష్మి మెటల్ ఇండస్ట్రీస్ | 4688 | 120 | 562560 | 325788 | 39095 | 364883 | 236772 |
| **5** | 250 W S.V. లాంప్ పిక్సర్స్ | J.K ఓల్డ్ ఐరన్ మర్చంట్ | 620 | 825 | 511500 | 399501 | 47940 | 447441 | 111999 |
| **6** | 2 x 400 W S.V. లాంప్ పిక్సర్స్ | లక్ష్మి మెటల్ ఇండస్ట్రీస్ | 70 | 1200 | 84000 | 80003 | 9600 | 89603 | 3997 |
| | **TOTAL** | | **5378** | | **1158060.00** | **805292.00** | **96635** | **901927.00** | **352768.00** |

పై ఉదహరించిన పట్టికల ప్రకారము MSTC, విజయవాడ వారు నిర్వహించిన ఈ – ఆక్షన్ నందు హెచ్చు పాటదారుల విలువను నగరపాలక సంస్థ వారిచే నిర్ణయించబడిన అంచనా విలువతో పోల్చగా వ్యత్యాసము ఈ క్రింది విధముగా ఉన్నది.

| **లాట్ నెం.** | **ఎలక్ట్రికల్ ఐటమ్స్** | **హెచ్చు పాట దారులు** | **సర్వీసుబుల్ మరియు అన్ సర్వీసుబుల్ – ఎలక్ట్రికల్ మెటిరియల్స్** | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | **Qty** | **రేటు** | **VMC వారిచే** నిర్ణయించబడిన **అంచనా** విలువ రూ. | **MSTC వారి ఆక్షన్ నందు** హెచ్చు పాట దారుల విలువ రూ . | **అంచనా** విలువ **కన్నా తక్కువ రూ.** |
| **3** | 140 W కాస్మో పోలీస్ పిక్సర్స్ **(సర్వీసుబుల్)** | సదరన్ మెటల్స్ | 190 | 850 | 161500 | 101001 | 60499 |
| **1** | 40 W ట్యూబ్ లైట్ పిక్సర్స్ **(అన్ సర్వీసుబుల్ –)** | లక్ష్మి మెటల్ ఇండస్ట్రీస్ | 4688 | 120 | 562560 | 325788 | 236772 |
| **5** | 250 W S.V. లాంప్ పిక్సర్స్ **(అన్ సర్వీసుబుల్ –)** | J.K ఓల్డ్ ఐరన్ మర్చంట్ | 620 | 825 | 511500 | 399501 | 111999 |
| **6** | 2 x 400 W S.V. లాంప్ పిక్సర్స్ **(అన్ –సర్వీసుబుల్)** | లక్ష్మి మెటల్ ఇండస్ట్రీస్ | 70 | 1200 | 84000 | 80003 | 3997 |

పై ఉదహరించిన మెటీరియల్స్ ను ఇప్పటి వరకు 6 పర్యాయములు ఈ – ఆక్షన్ నిర్వహించగా వాటిలో ఈ పర్యాయము ముందు ఆక్షన్ ల కంటే హెచ్చు విలువ వచ్చి ఉన్నది.

కావున మెటీరియల్స్ లో ఎక్కువ కోట్ చేసిన గుత్తేదారుల విలువను పరిశీలించి ఆమోదించుటకు మరియు ఆమోదించిన విలువలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc.E3-155972/2016)

6/429- విజయవాడ నగర పరిధిలో గల హెచ్.టి లైను (కరెన్సీ నగర్ నుండి పంట కాలువ రోడ్డు వరకు) జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము 100'-0" రోడ్డు వెడల్పు చేయుటలో భాగంగా రోడ్డు ఇరువైపులా 25 నిర్మాణములు మరియు 113 ఖాళీ స్థలములు మొత్తము 158 కలవు. అందులో 25 నిర్మాణములు తొలగించవలసియున్నది. సదరు ఇళ్ళ నిర్మాణాలు తొలగించుటకు స్ట్రక్చరల్ వాల్యుయేషన్ ఎస్టిమేషన్ తయారు చేయుట కొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి), విజయవాడ వారిని కోరగా వారి లేఖ నెం.5401/AT02/V.S/HT Line Pantakaluva road/18, ది.14-12-2018 ది.14 -12-2018 ద్వారా ఈ (కింది తెలిపిన 25 మంది యజమానుల యొక్క నిర్మాణాల విలువను (స్ట్రక్చరల్ వాల్యుయేషన్) మదింపు చేసి పంపియున్నారు.

| హెచ్.టి.లైను రోడ్డు విస్తరణ (కరెన్సీ నగర్ నుండి పంట కాలువ రోడ్డు వరకు) | | | | |
|---|---|---|---|---|
| *వ.నెం.* | *అడ్రస్* | *పేరు* | *స్ట్రక్చర్ టైపు* | *ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్& బి)వారు నిర్ణయించిన (స్ట్ర క్చరల్ కంపెన్సేషన్ (రూపాయలలో)* |
| 1 | 48-10-11 | శ్రీమతి చక్కా రమణమ్మ | AC Sheet Roof | 487885 |
| 2 | Church | జాన్ విలియమ్స్ | AC sheet roof & compound wall | 269149 |
| 3 | 48-13-1/4 | శ్రీ పి. కృష్ణారావు<br>తండ్రి: సుబ్బయ్య | AC Sheet Roof & Compound wall | 570543 |
| 4 | 48-13-38 | శ్రీమతి టి.కమలాబాయి<br>భర్త: శ్రీ టి.వెంకటేశ్వరరావు | AC sheet roof & compound wall | 333907 |
| 5 | 48-13-1/3A | శ్రీ బట్టినపాటి నాగ బ్రహ్మాచారి<br>తండ్రి: సుబ్బారావు | AC sheet roof | 135153 |
| 6 | | శ్రీమతి సేరుసు లక్ష్మి<br>భర్త: నాగరాజు | Tached | 55106 |
| 7 | 48-13-14 | శ్రీ చేన ఏడుకొండలు<br>తండ్రి: పేద సుబ్బయ్య | AC sheet roof & compound wall | 140944 |
| 8 | 48-13-4 | శ్రీ చేన ఏడుకొండలు<br>తండ్రి: పేద సుబ్బయ్య | AC sheet roof & compound wall | 140944 |

| | | | | |
|---|---|---|---|---|
| 9 | | శ్రీ ఉప్పు మస్తాన్<br>తండ్రి: ఏడుకొండలు | Tached | 20307 |
| 10 | | శ్రీ బత్తుల శ్రీను<br>తండ్రి: హనుమయ్య | Tached | 16418 |
| 11 | 54-1-17/3H | శ్రీ ఎన్.చిన అంకిరెడ్డి | RCC roof | 205447 |
| 12 | 54-1-17/3 | శ్రీ వి.వి.కృష్ణా రెడ్డి | RCC roof &<br>Compound wall | 409597 |
| 13 | 54-1-9F | శ్రీ నల్లూరి సుభాకర రావు<br>తండ్రి: (లేటు) ఎన్ కృష్ణారావు | AC sheet roof &<br>compound wall | 140543 |
| 14 | 54-1-9D | శ్రీమతి నల్లూరి సంధ్యా రాణి<br>భర్త: (లేటు) ఎన్ కృష్ణారావు | RCC Roof . AC<br>sheet roof &<br>compound wall | 737523 |
| 15 | | శ్రీమతి మన్నే హేమ<br>భర్త: శ్రీ వేములపల్లి శ్రీధర్ | AC Sheet Roof | 85457 |
| 16 | | శ్రీ నోలా దుర్గా రావు | AC sheet roof &<br>compound wall | 215592 |
| 17 | | 1) చలసాని సాంబశివరావు<br>తండ్రి:బసవయ్య<br>2)శ్రీమతి ఉప్పల రమ<br>భర్త వెంకటేశ్వరరావు<br>3) శ్రీ లింగం దుర్గా ప్రసాదు<br>తండ్రి :వెంకట రామయ్య | AC sheet roof &<br>compound wall | 202502 |
| 18 | 54-2/1-5C/3 | మౌనిక | AC sheet roof &<br>compound wall | 120420 |
| 19 | 54-1-72C | పి.విజయ లక్ష్మి | AC sheet roof &<br>compound wall | 78159 |
| 20 | 54-1-72C | పై.నాగమణి | AC sheet roof | 189029 |
| 21 | 48-13-1/4B | చిలంకుర్తి సుజాత | AC sheet roof &<br>compound wall | 356164 |
| 22 | 48-13-3/C | శ్రీమతి జాస్తి విజయ లక్ష్మి<br>భర్త: కమలాకర్ | RCC roof, AC<br>sheet roof, &<br>compound wall | 252519 |
| 23 | 48-13-1/3 | శ్రీమతి తుమ్మల దుర్గా రాణి<br>భర్త: వేణు గోపాల రావు | RCC roof, AC<br>sheet roof, &<br>compound wall | 478029 |

| | | | | |
|---|---|---|---|---|
| 24 | 48-13-45 | శ్రీ కొండిశెట్టి రత్న శేఖర్<br>తండ్రి: సత్యనారాయణ | RCC roof, AC sheet roof, & compound wall | 834341 |
| 25 | 48-13-1/4 | శ్రీమతి చలసాని జ్ఞాన ప్రసన్న<br>భర్త.వెంకటేశ్వరరావు | AC sheet roof & compound wall | 493269 |
| | | **మొత్తము రూపాయలలో** | | **6968947** |

కావున, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి), విజయవాడ వారు తెలియచేసిన ప్రకారము 25 నిర్మాణములకు మొత్తము నష్ట పరిహారము ((స్ట్రక్చరల్ వాల్యుయేషన్) రూ.69,68,947/- పైన తెలిపిన గృహ యజమానులకు చెల్లించుటకు గాను ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిపై చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.జి.2-141455/2016)

7/430- విజయవాడ వాంబే కాలనీ నందు శ్రీ కవల శామ్యూల్ గారు వాంబే కాలనీ ప్రాంత ప్రజల కొరకు ప్రార్ధనలు ఏర్పాటు చేయుచూ వారిని బైబిలానుసారముగా నడుచుకొనుటకు కృషి చేయుచున్నారు. శ్రీ కవల శామ్యూల్ గారు ప్రార్ధనలు ఏర్పాటు చేయుటకు వాంబే కాలనీ నందు స్థలము కేటాయించవలసినదిగా కోరియున్నారు. గతములో వాంబే కాలనీ నందు H బ్లాకులో 116.00 చ.గ. స్థలమును కేటాయించి ఇంతవరకు సదరు స్థలమును అప్పగించలేదనియు తెలియజేసియున్నారు.

అందుపై స్థల కేటాయింపు విషయమై వాంబే కాలనీ నందు పరిశీలించగా H బ్లాకులో 116.00 చ.గ. స్థలమును కేటాయించుటకు అవకాశము లేనందున B బ్లాకులో ఎలాట్ చేయుటకు అవకాశము ఉన్నందున మరియు శ్రీ కవల శామ్యూల్ గారు పలుమార్లు విజయవాడ నగరపాలక సంస్థ పాలకులను, అధికారులను కలిసి స్థలము కేటాయించవలసినదిగా కోరిన మీదట B బ్లాకు నందు ఎలాట్ చేయుటకు గౌరవ కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ కౌన్సిల్ ముందు ఉంచడమైనది.

(Rc.G4-153139/2009)

**<u>శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

8/431- విజయవాడ నగరపాలక సంస్థలో గతములో ప్రతిష్టాత్మకంగా కృష్ణా పుష్కరాలలో పారిశుధ్య సామాగ్రి కొనుగోలు విషయములో లోటుపాట్లు ఉన్నాయని గౌరవ మేయరు గారి ద్వారా మరియు గౌరవ కమీషనరు గారి ద్వారా త్రిసభ్య కమిటీ నియమించటం జరిగింది. దీనిపై సమగ్ర చర్చ జరుపవలసినదిగా ప్రతిపాదించటమైనది.

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.364, తేది.03-11-2018 నందు వాయిదా వేయడమైనది.)***

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

9/432- పాత రారాజేశ్వరీపేటలో ఎర్రకట్ట ధనేకుల వెంకటేశ్వర రావు ర్యాంపు కుడి ప్రక్కన Walking track చేస్తే చాలా బాగుంటుంది. Water pipe line నిమిత్తము చాలా మందికి గృహములు ఇచ్చినా ఇంకా వెళ్ళకుండా అక్కడే నివసిస్తున్నారు. చాలా మంది ప్రభుత్వం స్థలం Encroach చేసి ఇల్లు కట్టేసి అమ్మేసుకుంటున్నారు. గత 2 సంవత్సరాలలో పెట్టినా, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమీ పట్టించుకోలేదు. దయచేసి కమీషనరుగారిని Walking track వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:**

10/433- ది.30-03-2013వ తేదీన అప్పటి స్పెషల్ ఆఫీసరు పాలనలో గల కౌన్సిల్ తీర్మానము 1/166 ప్రకారము విజయవాడ నగరములో ప్రతి ఏటా మంచినీటి చార్జీలను 7 శాతము పెంపుదల చేస్తూ తీర్మానించి యున్నారు. సదరు పెంపుదలను వ్యతిరేకిస్తూ 2014లో నూతనముగా వచ్చిన ప్రజా కౌన్సిల్ ది.06-08-2014వ తేదీన తీర్మానము నెంబరు 58/58 మరియు 281/281 తీర్మానములలో ఏకగ్రీవముగా వ్యతిరేకిస్తూ అన్ని పార్టీల వారు తీర్మానించినారు. కానీ ప్రజా కౌన్సిలు వారి తీర్మానము 4 సంవత్సరములు గడిచినప్పటికీ అమలు జరుగలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఏ నగరములో కూడా ప్రతి ఏటా 7 శాతము పెంచి అమలు చేయు విధానము లేదు. విజయవాడ నగరానికి ప్రక్కనే జీవ నది కృష్ణా నది పుష్కలముగా ఉన్నప్పటికినీ, పట్టిసీమ నీరు కూడా అందుబాటులో ఉన్నప్పటికినీ ఈ విధముగా పెంచుట చేత ప్రజలు అందరూ వ్యతిరేకిస్తున్నారు.

దీనివలన ప్రతి ఏటా నీటి ఛార్జీలు పెరుగుట వలన ఆస్తి పన్ను కంటే నీటి పన్ను అధికమగుచున్నది. దీనివలన ప్రజల నుండి విముఖత ఎదురుకావడమే కాకుండా చాలామంది నగరపాలక సంస్థ కుళాయిలను తీసివేయుటకు సిద్ధమగుచున్నారు. అంతే కాకుండా ప్రయివేటు సంస్థలు అతి తక్కువ ధరకు సరఫరా చేసే మినరల్ వాటరును ఉపయోగించుటకు ఇష్టపడుచున్నారు.

పై విషయములన్నింటినీ దృష్టిలో ఉంచుకొని, పెంచిన 7 శాతము మంచినీటి ఛార్జీలను తక్షణమే రద్దు చేసి జనవరి 2019 నుండి అమలు చేస్తూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

11/434- 4వ డివిజను పరిధిలోని బెత్లెహెంనగర్ అంగన్వాడీ స్కూల్ దగ్గర వేస్ట్ వాటర్ పోవడానికి అండర్ గ్రౌండ్ ద్వారా పోతుంది. ఇది షుమారు 9 అడుగుల లోతు ఉంటుంది. ఈ అండర్ గ్రౌండ్ నిర్మించి షుమారు 40 సంవత్సరాలు అవుతుంది. ఈ పైపులలో సిల్ట్ బాగా పేరుకుపోయి వేస్ట్ వాటర్ వెళ్ళడం లేదు. దానివలన పల్లపు ప్రాంతమైన బెత్లెహెంనగర్ అంబేద్కర్ బొమ్మ దిగువ భాగంలో రెండు ఆడుగుల మేర వేస్ట్ వాటర్ ప్రతిరోజు నిలుస్తుంది. దానివలన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కావున దానికి శాశ్వత పరిష్కారం కోసం

షుమారు 200 మీటర్ల వరకు 9 అడుగుల లోతు తవ్వి సైడు కాంక్రీట్ తో కాలువ లాగా నిర్మించి పైన బిళ్ళలు వేస్తే శాశ్వత పరిష్కారం అవుతుంది. ఈ ప్రజలు చిరకాల కోరికను శాశ్వత పరిష్కారం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

12/435- 4వ డివిజను పరిధిలోని హై స్కూల్ రోడ్డులో గల కమ్యూనిటీ హాలు నందు మహిళలకు ఉచితంగా టైలరింగ్ నేర్పించినారు. షుమారుగా 70 మంది నేర్చుకున్నారు. టైలరింగ్ నేర్చుకొని షుమారుగా 8 నెలలు అయినది. నేర్పించేటప్పుడు కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తామని చెప్పినారు. కానీ 8 నెలలు అయినా ఇంతవరకు మా డివిజన్ కు కుట్టు మిషన్ లు ఇవ్వలేదు. కావున, కుట్టుమిషన్ లను త్వరితగతిన ఇప్పించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

13/436- 4వ డివిజను పరిధిలోని గుణదల సెంటర్ క్రాంతి బార్ సందులో కల్వర్టు మరియు సైడు కాలువ పూర్తిగా సిల్ట్ మరియు చెత్తా చెదారంతో నిండి రోడ్ల పైకి మురికి నీరు వస్తుంది. దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, పాదచారులు బాగా ఇబ్బంది పడుతున్నారు. గంగిరెద్దుల దిబ్బ నుండి వాడే వేస్టు వాటర్ అంతా ఈ కాల్వ నుండి ప్రవహిస్తుంది. దీనివలన దోమలు విపరీతంగా పెరిగి పోయినాయి. స్థానికులు అనారోగ్యానికి గురి అవుతున్నారు. కావున, ఈ కాలువ సైజు చిన్న JCB తో సిల్ట్ మొత్తం తీయించి కల్వర్టు పెద్దది నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ ఎమ్.ఎల్.ఏ., గారి ప్రతిపాదనలు:</u>**

14/437- శ్రీ బడేటి ధర్మారావు గారు 45 డివిజన్ మధురానగర్ పసుపుతోట 4వ లైనులో ప్రజలందరికీ సుపరిచయస్తులు. మధురానగర్ పసుపుతోట ఏరియా అభివృద్ధికి ఎంతగానో కృషి చేసినారు. ప్రతినిత్యము అనేక సేవ కార్యక్రమములు చేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసినారు. అనేక ధార్మిక మరియు ఆధ్యాత్మిక కార్యక్రమములు నిర్వహించినారు.

కావున స్థానిక ప్రజల కోరిక మేరకు మరియు శ్రీ బడేటి ధర్మారావు గారు చేసిన సేవలకు గుర్తింపుగా మధురానగర్ పసుపుతోట 4వ లైనుకు శ్రీ బడేటి ధర్మారావు వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

15/438- విజయవాడ నగరపాలక సంస్థ వారు హోలీ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్, వాంబే కాలనీ వారికి ప్రార్ధనా మందిరం నిర్మాణము కొరకు వాంబే కాలనీ H-Block నందు 116.56 Sq.Yards స్థలము కేటాయించడం జరిగింది. సదరు హోలీ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్, వాంబే కాలనీ వారికి నేటి వరకు విజయవాడ నగరపాలక సంస్థ వారు స్థలము అప్పచెప్పడం జరగలేదు. అనేక పర్యాయాలు వారు అధికారులను కలవగా ప్రస్తుతం ఆ స్థలము ఇచ్చుటకు అవకాశము లేదని తెలియచేసినారు.

ఇందుపై తెలియజేయునది ఏమనగా హోలీ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్, వాంబే కాలనీ వారు అనేక సంవత్సరములుగా వాంబే కాలనీ నందు ప్రార్ధనలు చేయుచున్నారు. అలాగే వారి ముఖ్యమైన పండుగల నాడు విధిగా పేదవారికి సేవా కార్యక్రమాలు చేయుచున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థ, వాంబే కాలనీ H-Block నందు గల 116.56 Sq.Yards ఖాళీ స్థలము హోలీ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్, వాంబే కాలనీ వారికి ప్రార్ధనా మందిరం నిర్మాణము కొరకు కేటాయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.46, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

16/439- 2వ డివిజన్ కరెన్సీనగర్ లోని అమరావతి మార్బుల్స్ ప్రక్కనే గల కడియాల రామకృష్ణయ్య రోడ్డు నుండి సర్వీసు రోడ్డు వరకు గల రోడ్డుకు "శ్రీ వేంకట నాంచారయ్య దొండపాటి" అనే పేరును కాలనీ పెద్దలందరూ ఆమోదించుకొని సంతకములు చేసి ఇచ్చిన విన్నపము మేరకు, సదరు పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (యిందుతో పాటు కరెన్సీ నగర్ గృహ మరియు స్థల యజమానుల వెల్ఫేర్ అసోసియేషన్ వారు కమీషనర్ గారికి వ్రాసిన లేఖను జత పరచడమైనది)

(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము తీర్మానము నెం.13, తేది.13-07-2018 మరియు తీర్మానము నెం.27, తేది.11-10-2018 లందు వాయిదా వేయడమైనది)

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.47, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

17/440- 2వ డివిజన్ కరెన్సీనగర్ లో బల్లెం వారి రోడ్డు నుండి సర్వీసు రోడ్డు వరకు గల 60 అడుగుల రోడ్డుకు "శ్రీ బాయిన బాబూజీ" గారి పేరు పెట్టుటకు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు అంగీకరించినందున సంతకములు చేసి సమర్పించిన విన్నపము మేరకు సదరు పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (శ్రీ బాయిన బాబూజీ గారు ఈ విషయముపై విజయవాడ నగరపాలక సంస్థ నిధులకు రూ.4,00,000/-లు డి.డి. ల ద్వారా చెల్లించినారు. సదరు డి.డి.ల నెంబర్లు వరుసగా 1) 502002, 2) 502003, 3) 502005 4) 502006 ; తేది: 11-12-2018)

***(క్రీడలు, ట్రాఫిక్, ప్రత్యేక కమిటీ సమావేశము తీర్మానము నెం.14, తేది: 13-07-2018 మరియు తీర్మానము నెం.28, తేది: 11-10-2018 లందు వాయిదా వేయడమైనది.)***

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.48, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

18/441- 53వ డివిజన్ రామకృష్ణాపురం 3వ రోడ్డుకు ప్రముఖ వ్యక్తి శ్రీ పెనుమత్స అప్పలరాజు గారి పేరును రామకృష్ణాపురం లోని 3వ రోడ్డుకు పెట్టవలసినదిగా స్థానిక పెద్దలు, ప్రజలు కోరుకుంటున్నారు. కనుక, వారి విన్నపములు పరిగణన లోకి తీసుకొనవలయునని వారి వినతి పత్రాన్ని జత చేయుచూ ప్రతిపాదించుచున్నాను. (రామకృష్ణాపురం రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి లేఖను యిందుతో జత చేయడమైనది)

**శ్రీమతి కె.అనసూయ, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.49, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

19/442- 43వ డివిజన్ నందు సాంబమూర్తి రోడ్డు నందు బావాజీపేట కాలువ ఒడ్డున అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.53, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

20/443- 28వ డివిజన్ పరిధిలోని ప్రియదర్శినీ కాలనీలో క్రొత్తగా నిర్మిస్తున్న మహిళా కమ్యూనిటీ భవన్ ను మన శాసన మండలి సభ్యులు శ్రీ బుద్ధా వెంకన్న గారి కృషితో నిర్మిస్తున్నాము. కావున, ఆ కమ్యూనిటీ భవన్ కు **"బుద్ధా వెంకన్న మహిళా కమ్యూనిటీ భవన్"** గా నామకరణం చేయాలని కోరుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.54, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

21/444- విజయవాడ గవర్నరుపేట లోని చల్లపల్లి బంగాళా దగ్గర నుండి పోలీస్ స్టేషన్ రోడ్డు నుండి పూల కొట్లు వరకు (లెనిన్ సెంటర్) కు ఉన్న రోడ్డుకు నా తండ్రి స్వర్గీయ నెల్లిబండ్ల అమృత రాజు గారి పేరు నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను. ఇక్కడ నివసించు ప్రజలు కూడా ఇందుకు సమ్మతించి మాకు అభ్యంతరము లేదు, మాకు సమ్మతమని లేఖ వ్రాసి ఇచ్చినారు. కావున, ఈ 25 అడుగుల రోడ్డుకి **"అమృత రాజు రోడ్డు"** గా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను. ఇందుతోపాటు స్థానిక ప్రజల సంతకములతో కూడిన లేఖను జతపరచుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.55, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

22/445- 28వ డివిజన్ పోలీస్ కాలనీ లోని శ్రీ నారా చంద్రబాబు నాయుడు రైతు బజారు రోడ్డును ఆనుకొని ఉన్న లింకు రోడ్డునకు పేరు లేకపోవుట వలన స్థానికుల అభ్యర్ధన మేరకు డోర్ నెం.76-14-154 నుండి డోర్ నెం.76-14-186 వరకు గల రోడ్డుకు **"కొల్లిపర వారి వీధి"** గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (స్థానిక ప్రజల సంతకములతో కూడిన లేఖను ఇందుతో జతపరచుచున్నాను)

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.56, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

23/446- భవానీపురం 28వ డివిజన్ పరిధి లోని డోర్ నెం.1-4-173/1 నుండి 76-8/1-16 వరకు అక్కడ నుండి డోర్ నెం.1-4-186/11, B డోర్ నెంబరు వరకు ఉన్న బట్టల తాతయ్య (దామెర్ల అక్కయ్య) గారి వీధిలో నివాసం ఉంటున్న స్థానికులు వ్రాసుకున్న విన్నపము ఏమనగా,

పైన తెల్పిన విధంగా డోర్ నెం.1-4-173/1 నుండి డోర్ నెం.76-8/1-16 వరకు అక్కడ నుండి డోర్ నెం.1-4-186/11, B డోర్ నెంబరు వరకు ఉన్న వీధిని ప్రస్తుతం బట్టల తాతయ్య వీధిగా స్థానికంగా వాడుకలో ఉండి, అదే పేరును ఈ వీధికి కొనసాగిస్తూ, ఆ పేరునకు దామెర్ల అక్కయ్య పేరును జోడించి మొత్తంగా **"బట్టల తాతయ్య వీధి (దామెర్ల అక్కయ్య వీధి)"** గా నగరపాలక సంస్థలో తీర్మానం చేయాలని కోరుతున్నాము. ఈయన తన సొంత నిధులతో స్థానికంగా నడకదారికి కృషిచేసి యున్నారు. ఈయన 1971 లో మొదటిగా ఇక్కడ ఇల్లు నిర్మించారు. (స్థానిక ప్రజల సంతకములతో కూడిన లేఖను ఇందుతో జత పరచుచున్నాను)

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.57, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

24/447- 26వ డివిజన్ లోని నాలుగు స్తంభాల సెంటర్ లో అడ్డ రోడ్డునకు **"ఇందుగల శకుంతలా దేవి రోడ్డు"** గా నామకరణం చేయాలని అక్కడి ప్రజలు కోరుచున్నారు. కావున, వారి కోరిక మేరకు పైన తెల్పిన పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.58, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

25/448- 28వ డివిజన్ పరిధిలోని మహమ్మదీయ కో-ఆపరేటివ్ సొసైటీ ప్లాట్స్ లలో ప్లాట్ నెం.164 నుండి ప్లాట్ నెం.179 ప్లాట్స్ మధ్య గల రోడ్డునకు స్థానిక ప్రజల కోరిక మేరకు **"పత్తి వారి వీధి"** గా నామకరణం చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.59, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

26/449- 26వ డివిజన్ లో ఆర్.కె.పబ్లిక్ స్కూల్ అడ్డ రోడ్డుకు **"సుబ్బారెడ్డి పోతిరెడ్డి"** గారి పేరును, ఆ రోడ్డునకు పెట్టుటకు ప్రజలందరూ కోరుచున్నారు. కావున, వారి పేరును ఆ అడ్డ రోడ్డునకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.60, తేది.22-12-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

27/450- 26వ డివిజన్ లోని మైనంపల్లి సుబ్బారావు హై స్కూల్ 2వ అంతస్తు నిర్మాణం కొరకు ఇంతక్రితం కొంత సొమ్మును సర్వ శిక్షణా వారు ఇచ్చియున్నారు. మిగతా పని పూర్తి చేయుటకుగాను బుద్దా వెంకన్న (M.L.C) గారు ఇచ్చియున్నారు. కావున, స్కూల్ యొక్క 2వ అంతస్తుకు **"బుద్దా అప్పారావు మరియు బుద్దా నాగాయమ్మ"** గార్ల పేర్లను పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహర్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

28/451- విజయవాడ మున్సిపాలిటీ ది.06-06-1981 నాడు విజయవాడ నగరపాలక సంస్థగా మార్చబడినది. కనుక, నగరపాలక సంస్థగా మార్చబడిన తేదీ నుండి ఈ రోజు వరకు విజయవాడ నగరపాలక సంస్థలో గౌరవ మేయరు పదవిని అలంకరించిన గౌరవ మేయర్ల యొక్క చిత్ర పటములను నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలు నందు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

29/452- విజయవాడ నగరపాలక సంస్థ JnNURM పథకం నిధులు వెచ్చించి నగరములోని అనేక డివిజన్ లలో భూగర్భ డ్రైనేజీ పథకం ఏర్పాటు నిమిత్తం పైపు లైన్లు, సంపుల నిర్మాణం పూర్తి చేసి, సదరు పథకమును గృహ వినియోగ డ్రైనేజీ కనెక్షన్లు మంజూరు చేసి ప్రజా వినియోగములోనికి తీసుకురావడం వలన నగరపాలక సంస్థకు ఆదాయం లభిస్తుంది.

కానీ, వన్ టౌన్ లో అనేక డివిజన్ లలో పథకం ప్రజా వినియోగమునకు చేరలేదు. కావున, JnNURM పథకం ద్వారా చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పథకమును గృహ వినియోగ కనెక్షన్లు ఇచ్చి ప్రజా ఉపయోగములోనికి తీసుకురావడానికి తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

30/453- విజయవాడ నగరములో కొండ ప్రాంతములో డివిజన్ లలో ఆటో, ముఠా, రిక్షా కార్మికులు, వివిధ చేతి వృత్తులపై ఆధారపడి జీవనం సాగించే పేద, మధ్య తరగతి ప్రజలు నివాస గృహాలు నిర్మించుకుని జీవిస్తున్నారు. వారి నివాస గృహాలకి పట్టాలు రిజిస్ట్రేషన్ చేయకపోవటం వలన వారి కుటుంబ జీవనావసరాలకు పలు ఇబ్బందులు పడుతున్నారు.

కావున కొండ ప్రాంతములో ఉన్న అన్ని డివిజన్ లలో నిరుపేద, మధ్య తరగతి ప్రజల నివాస గృహాలకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు రిజిస్ట్రేషన్ చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

31/454- రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగంలో పని చేస్తున్న నిరుపేద కార్మికులు మరణిస్తే వారి కుటుంబాలను ఆర్థికంగా కాపాడుటకు "చంద్రన్న భీమా పథకము"ను ప్రవేశ పెట్టినది. దీనివలన అనేక కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది.

ఈ "చంద్రన్న భీమా పథకము" నిబంధనలో ఉన్న సహజ మరణం జరిగిన కార్మికుల కుటుంబానికి రూ.2.00 లక్షలు గానూ, ప్రమాదం వలన మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5.00 లక్షలు చెల్లించునట్లుగానూ మరియు మరణించిన కార్మికుని, వయో కాల పరిమితిని పరిగణించకుండా ప్రతి ఒక్కరికి చంద్రన్న భీమా పథకం ప్రయోజనాలు మంజూరు

చేయునట్లు నిబంధనలు సడలించునట్లు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

32/455- విజయవాడ నగరపాలక సంస్థ అన్ని డివిజన్ లలో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళా, వివిధ పింఛన్లు మంజూరు కొరకు అప్లికేషన్స్ పెట్టుకొనగా అర్హులైన లబ్ధిదారులుగా ది.31-12-2018 నాటికి గుర్తించబడిన వారందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయుటకు తగు చర్యలకై రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

33/456- విజయవాడ నగరపాలక సంస్థ హెల్త్ విభాగం, పార్కు, మలేరియా తదితర విభాగాలలో పని చేస్తున్న డ్వాక్వా, సి.ఎమ్.ఇ.పై కార్మికుల వేతనాలు G.O.Ms.No.151 Finance (HR-1 Plg. & Policy) Dept., dt.08-08-2016 ప్రకారం సవరించి అమలు జరపాలని ఉత్తర్వులు ఇవ్వడమైనది. కానీ, వేతనాల సవరణ అమలు జరగని కారణముగా తదుపరి రాష్ట్ర ప్రభుత్వం Roc.No.12033/16/2018-M3, dt.11-01-2019 మెమోను A.P.Municipal Director of Administration వారు జారీచేసి యున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వ G.O. మరియు Memo ఉత్తర్వులననుసరించి నగరపాలక సంస్థ డ్వాక్వా, సి.ఎమ్.ఇ.పై, పారిశుద్ధ్య, మలేరియా, పార్కు తదితర విభాగాల కార్మికుల వేతనాలు, వేతన ఎరియర్స్ వెంటనే సవరించి అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

34/457- 28వ డివిజన్ పరిధిలోని ప్రియదర్శిని కాలనీలో వాటర్ ట్యాంకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతున్నాము.

35/458- 28వ డివిజన్ పరిధిలోని హజరత్ గాలీబ్ శాహిద్ దర్గా ప్లాట్స్ నందు అరపై అడుగుల రోడ్డు చివరన వాసవి కళ్యాణమండపం రోడ్డునకు కలిసినట్లుగా కార్పోరేషన్ వారి లే-అవుట్ మ్యాప్ లో ఉన్నది. కావున సదరు రోడ్డు Andhra Pradesh Housing Board వారి ఆఫీస్ కొరకు ప్రహరీగా తీగ చుట్టారు. కావున కార్పోరేషన్ అధికారులు రోడ్డునకు కలుపుతూ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

36/459- 28వ డివిజన్ పరిధిలోని పోలీస్ కాలనీలో క్రొత్తగా నిర్మించవలసిన రోడ్లు ఉన్నాయి. క్రొత్తగా ఏర్పడిన కాలనీ నందు అభివృద్ధికి నోచని రోడ్లు కలవు. కావున సైడు కాల్వలు, రబ్బీష్ రోడ్లను అభివృద్ధి చేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

37/460- 17వ డివిజన్ లో ముస్లిమ్స్ కొరకు షాదిఖానా నిర్మాణం గురించి M.L.A., గారు, మేయరు గారు 6వ విడత జన్మభూమి కార్యక్రమములో O.K అయిందని చెప్పారు. స్థానిక కార్పోరేటరుగా నా కల నెరవేరినందుకు M.L.A., గారికి, మేయరు గారికి ధన్యవాదములు

తెలియజేస్తున్నాను. ఈ షాధిఖానా ఏ నిధుల నుండి నిర్మాణం చేపడతారు. త్వరితగతిన ప్రారంభోత్సవం చేపట్టాలని స్థానిక కార్పోరేటరుగా ప్రతిపాదన చేస్తున్నాను.

38/461- 17వ డివిజన్ లో జార్జిపేటలో నూతనముగా నిర్మించిన రోడ్డుకు కరంటు సప్లై సరిగ్గా లేదు. ఈ రోడ్డులో స్ట్రీట్ లైట్స్, వైరింగ్ లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో వెంటనే స్ట్రీట్ లైట్స్, వైరింగ్ వెంటనే వేయవలెనని ప్రతిపాదన.

**శ్రీ బోండా ఉమామహేశ్వరరావు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్.ఎల్.ఏ., గారి ప్రతిపాదన:**

39/462- 46వ డివిజన్ G.S.Raju రోడ్డు, ముత్యాలంపాడు నందు గల దోభీ ఖానా నుంచి స్నానాల రేవు వరకు కాలువ ఒడ్డున గల స్థలము నిరుపయోగముగా ఉన్నది. స్థానికముగా ఉన్న యాదవ సంఘము వారు సదరు స్థలమును వారు అభివృద్ధి చేసుకొని వారి సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకొనగలమని తద్వారా వారి సంఘ అభివృద్ధితో పాటు నియోజక వర్గం లోని యాదవులందరికీ ఉపయోగంగా ఉండునని తెలియచేసినారు.

కావున 46వ డివిజన్ G.S.Raju రోడ్డు, ముత్యాలంపాడు నందు గల దోభీ ఖానా నుంచి స్నానాల రేవు వరకు కాలువ ఒడ్డున గల ఖాళీ స్థలమును 46వ డివిజన్ యాదవ సంఘము వారికి కేటాయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

40/463- 13వ డివిజన్ లోని బృందావన కాలనీలో చాలామంది ప్రజలు నివాసం ఉంటున్నారు. కరంటు హై వోల్టేజి రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతూ కార్పోరేటర్ అయిన నా దృష్టికి తెచ్చినారు. అక్కడ 40 గజాల స్థలం నగరపాలక సంస్థకు చెందినది నిరుపయోగముగా ఉంది. కావున, అక్కడి స్థానికులు సబ్-స్టేషన్ కట్టించవలసినదిగా కోరియున్నారు. కావున, ఆ స్థలమును సబ్-స్టేషన్ కు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:**

41/464- మా 59వ డివిజన్ లో గల లగడపాటి రాజగోపాల్ కళ్యాణమండపం ముఖ్యంగా క్రిస్టియన్ కళ్యాణమండపముగా నిర్మించడం జరిగినది.

కానీ, ఇప్పుడు క్రిస్టియన్ కళ్యాణమండపము అనే పేరుని తొలగించడం జరిగినది. నేను ఒక క్రిస్టియన్ మైనారిటీకి చెందిన ప్రజా ప్రతినిధిగా ఈ యొక్క క్రిస్టియన్ అనే పదం తొలగించినందుకు తీవ్రంగా నా యొక్క బాధను వ్యక్తపరుస్తున్నాను. కావున దయచేసి పూర్తిగా క్రిస్టియన్ కళ్యాణమండపముగా ఉంచి మరియు క్రిస్టియన్లకు ఈ కళ్యాణమండపము నందు చేసుకునే ఫంక్షన్ల యందు రాయితీ కూడా ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

42/465- 18వ డివిజన్ నందు గల గిరిపురంలోని కొడాలి ఇశ్రాయేలు వీధి మరియు ఇందుపల్లి జయరాజు వీధి నందు గల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ బాగా పాడైపోయిన కారణము వలన

ఆ యొక్క అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నూతనముగా వేసి C.C రోడ్డు కూడా వేయించవలసినదిగా కౌన్సిల్ వారికి ప్రతిపాదించడమైనది.

43/466- 18వ డివిజన్ నందు గల ఉడ్ పేట నందు వందనం వీధి మరియు అంబేద్కర్ వీధి నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పాడయిపోయిన కారణంగా నూతనముగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసి మరియు C.C రోడ్డు కూడా వేయించవలసినదిగా కౌన్సిల్ వారికి ప్రతిపాదించడమైనది.

44/467- 18వ డివిజన్ నందు గల లబ్బీపేట లోని తెంటు గౌరయ్య వీధి మరియు గరుడ హోటల్ సందు నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ బాగా పాడైపోయిన కారణంగా నూతనముగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీని మరియు C.C రోడ్డు వేయించవలసినదిగా కౌన్సిల్ వారికి ప్రతిపాదించడమైనది.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

45/468- 28వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ నందు క్రొత్తగా నిర్మించిన అన్నా క్యాంటీన్ ప్రక్కన ఖాళీ స్థలములో నగర TDP అధ్యక్షులు, ప్రభుత్వ విప్ శ్రీ బుద్దా వెంకన్న గారు భవానీపురం, ఊర్మిళానగర్, విద్యాధరపురం ప్రాంత ప్రజల కోరిక మేరకు బడుగు, బలహీన వర్గాల కోసం ఒక B.C కమ్యూనిటీ భవన్ నిర్మించాలని తెలిపారు. కావున ఆ ప్రాంతములో B.C కమ్యూనిటీ హాలు నిర్మించాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ ఎస్.నాగేంద్ర రెడ్డి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదనలు:**

46/469- 9వ డివిజనుకు చెందిన ఇన్ కంటాక్స్ కాలనీలోని పార్కునకు ఇప్పటివరకు ఎటువంటి నామకరణం చేసి యుండలేదని, స్థానికులు అందరూ సదరు పార్కునకు **"కోనేరు రామ తులశమ్మ"** గారి పేరు నామకరణం చేయుటకు తీర్మానిస్తూ, సదరు పార్కునకు కోనేరు రామతులశమ్మ గారి పేరు నామకరణం చేయుటకు గాను నగరపాలక సంస్థకు చెల్లించవలసిన కాలనీ వాసుల కంట్రిబ్యూషన్ క్రింద రూ.60,000/-లు (అక్షరముల అరవై వేల రూపాయలు మాత్రమే) చెల్లించుటకు తీర్మానించుకొనియున్నాము.

ఇన్ కంటాక్స్ కాలనీలోని పార్కునకు **"కోనేరు రామ తులశమ్మ"** గారి పేరు నామకరణం చేయుటకు ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

47/470- 9వ డివిజనుకు చెందిన R.R గార్డెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలోని పార్కునకు ఇప్పటివరకు ఎటువంటి నామకరణం చేసి యుండలేదని, స్థానికులు అందరూ సదరు పార్కునకు **"కోనేరు మధుసూదనరావు"** గారి పేరు నామకరణం చేయుటకు తీర్మానిస్తూ, సదరు పార్కునకు కోనేరు మధుసూదనరావు గారి పేరు నామకరణం చేయుటకు గాను నగరపాలక సంస్థకు చెల్లించవలసిన కాలనీ వాసుల కంట్రిబ్యూషన్ క్రింద రూ.60,000/-లు (అక్షరముల అరవై వేల రూపాయలు మాత్రమే) చెల్లించుటకు తీర్మానించుకొనియున్నాము.

R.R రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలోని పార్కునకు **"కోనేరు మధుసూదనరావు"** గారి పేరు నామకరణం చేయుటకు ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారు ప్రతిపాదన:**

48/471- గత సంవత్సర కాలం క్రితం “కౌన్సిల్ తీర్మానం మేరకు సబ్-లీజుదారులు 66 నెలల రెంట్ పే చేసినట్లయితే వారికి మ్యుటేషన్ చేసే విధం” గా మనం తీర్మానం చేసియున్నాము. కానీ సబ్-లీజుదారులు 66 నెలల రెంట్ అంటే చాలా భారంగా భావించి ఎవరూ ముందుకు రావడం లేదు. కావున 36 నెలలకు తగ్గించినట్లయితే కార్పోరేషన్ కి ఆదాయం వస్తుంది. సబ్-లీజుదారులు కూడా ముందుకు వస్తారు. మనం లీజుకు 3 సం.ముల కాలం నిర్ణయించి 5 సం.ముల రెంట్ మ్యుటేషన్ అంటే ఎవరూ రావడం లేదు. షుమారు ఒక సంవత్సర కాలము అయిననూ ఏ ఒక్కరూ చెల్లించలేదు. కావున 66 నెలల నుండి 36 నెలలకు తగ్గించినట్లైతే బాగుంటుంది. నా డివిజన్ లో మునిసిపల్ కాంప్లెక్స్ లు ప్రధానమైనవి ఉన్నవి. కావున, ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

49/472- 14వ డివిజన్ లోని రామలింశ్వరనగర్ ప్రధాన రహదారి ద్వారా పొట్టి శ్రీరాములు హై స్కూల్ దాగార ఉన్నటువంటి పంపింగ్ స్టేషన్ నుంచి మరియు పోలీస్ కాలనీ పంపింగ్ స్టేషన్ నుంచి మురుగునీటిని రామలిగేశ్వరనగర్ ప్రధాన రహదారి నుంచి రామలింశ్వరనగర్ లో STP లోనికి చేరే విధంగా పైపు లైన్లు వేయబడినవి. సదరు పైపు లైన్లు తరచూ పగిలిపోవటం వలన రామలింశ్వరనగర్ ప్రధాన రహదారికి తీవ్ర అంతరాయం కలుగుచున్నది. సదరు విషయాన్ని విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నందు ప్రతిపాదన ఆమోదించి పైపు లైను మార్పు చేయుటకు నిర్ణయించి 14వ ఆర్థిక సంఘము నందు నిధులు మంజూరు చేసినందున సదరు పైపు లైనును రామలింశ్వరనగర్ లోని రిటైనింగ్ వాల్ ప్రక్క నుంచి STP కి వెళ్ళే విధంగా పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

50/473- విజయవాడ నగరములో ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద అందరికి ఇళ్ళు NTR నగర్ జక్కంపూడి లోని నివాస గృహముల కొరకు లబ్దిదారులు 430 చ.అ. ల కొరకు (డబల్ బెడ్ రూమ్) వారి అంగీకార ప్రత్రముతో పాటు రూ.25,000/-లు కమీషనరు గారు, విజయవాడ పేరుతో D.D. ని చెల్లించిన వారందరికీ వారి అభ్యర్ధన మేరకు 430 చ.అ. ల ఇల్లు కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

51/474- 7% నీటి ఛార్జీలు తగ్గించే దిశగా తీర్మానించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

71/494- 28వ డివిజన్ పరిధిలోని RTC వర్క్ షాపు రోడ్డు లోని అన్నా క్యాంటీన్ నిర్మాణం చేసిన స్థలంలో మరియు వెనుక వైపున పార్కుగా అభివృద్ధి చేసినారు. నగరపాలక సంస్థ ద్వారా నిర్మితమవుతున్న ఈ పార్కుకు **"కేశినేని శ్రీనివాస్ (నాని) పార్కు"** గా నామకరణం చేయాలని కోరుతున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.98, తేది.19-01-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

72/495- 28వ డివిజన్ లోని మిల్క్ కాలనీలో 10 సెంట్లు గల ఖాళీ స్థలంలో నగర కార్పోరేషన్ కు లే-అవుట్ ద్వారా వచ్చినటువంటి స్థలం పార్కుగా అభివృద్ధి చేసుకొనుటకు స్థానిక నివాసి చాగంటి శ్రీనివాస రెడ్డి గారు ముందుకొచ్చారు. కావున, డోర్ నెం.76-14-99 గల రోడ్డునకు **"చాగంటి పుల్లారెడ్డి రోడ్డు"** గాను మరియు అక్కడి పార్కునకు కూడా **"చాగంటి పుల్లారెడ్డి"** గారి పేరు నామకరణం చేయాలని స్థానికుల సంతకాలు సేకరణ చేసి ఇచ్చారు. కావున, తగు ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ పిన్నంరాజు త్రిమూర్తిరాజు, 46వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.99, తేది.19-01-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

73/496- 46వ డివిజన్ ముత్యాలంపాడు నందు గల గవర్నమెంటు ప్రెస్ సెంటర్ గా పిలువబడే ఆ సెంటర్ కు అధికారికంగా ఎటువంటి పేరు లేని కారణంగా గత ఎంతో కాలంగా అక్కడ ప్రజలందరికీ సుపరిచితులు, సంఘ సేవకులు ఎంతో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకొని ఎంతోమందికి ఆదర్శప్రాయంగా ఉంటున్న "పిన్నంరాజు సత్యనారాయణ రాజు" గారి పేరును ఆ సెంటర్ కు పెట్టవలసినదిగా స్థానికుల అభ్యర్ధన మేరకు **"పిన్నంరాజు సత్యనారాయణ రాజు సెంటర్"** గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కె.దుర్గా భవాని, 51వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.100, తేది.19-01-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

74/497- 51వ డివిజన్ లోని అయోధ్య నగర్ మెయిన్ రోడ్డుకు **"కోటిబోయిన వారి వీధి"** గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను. దీనికి అక్కడి స్థానికులు కూడా అంగీకారము తెలిపియున్నారు.

**శ్రీమతి బుగత ఉమామహేశ్వరి, 56వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.101, తేది.19-01-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

75/498- 56వ డివిజన్ లోని D బ్లాక్ 184వ అపార్టుమెంటు గల రోడ్డునకు **"బుగత తమ్మినాయుడు"** పేరును వీధి పేరుగా నామకరణం చేయుటకు అక్కడి ప్రజలు కూడా కోరుచున్నారు. కావున, వారి పేరును వీధి పేరుగా పెట్టవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.102, తేది.19-01-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

76/499- 28వ డివిజన్ పరిధి లోని పాత హౌసింగ్ బోర్డు కాలనీ లోని బ్లాక్స్ నెం.13, 14, 30, 48 మధ్య గల పార్కునకు తూర్పు వైపున రోడ్డు కలదు. ఆ పార్కునకు స్థానిక కార్పోరేటర్ **"యేదుపాటి రామయ్య పార్కు"** గా నామకరణం చేయాలని స్థానిక ప్రజల కోరిక మేరకు స్థానిక కార్పోరేటర్ గా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.103, తేది.19-01-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

77/500- 28వ డివిజన్ పరిధిలోని ప్రగతి న్యూ HIG హౌసింగ్ బోర్డు కాలనీ గృహ యజమానుల సంక్షేమ సంఘం వారి సామాజిక స్థలంలో శ్రీ కోనేరు శ్రీధర్, వి.ఎమ్.సి కళ్యాణమండపం ప్రక్కన

మిగిలిన స్థలమును వి.ఎమ్.సి ఉద్యానవనంగా దాత తన స్వంత ఖర్చులతో ప్రహరీ నిర్మించి పేరు పెట్టుకొనుటకు గతములో అభ్యర్ధించినందున ఈ ఉద్యానవనమునకు **"కీర్తి శేషులు ధనాలకోట వేదవతి"** గారి పెట్టుటకు సంక్షేమ సంఘం వారు ఏకగ్రీవంగా నిర్ణయించి, తీర్మానించినందున పై కమిటీ వారిని ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ ఛైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.104, తేది.19-01-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

78/501- 13వ డివిజన్ లోని పటమటలంక లోని మెయిన్ రోడ్డు, నేషనల్ హైవే నుంచి రామాలయం పెద్ద గుడి వరకు **"నందమూరి తారక రామారావు రోడ్డు"** గా నామకరణం చేయవలసినదిగా అక్కడి ప్రజలు కోరుచున్నారు. కావున, N.T.R గారి పేరును పెట్టవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.105, తేది.19-01-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

79/502- కబేళా సెంటర్ లోని HB పెట్రోల్ బంకు ప్రక్క వీధికి **"శ్రీ లంకిరెడ్డి తాతిరెడ్డి గారి వీధి"** గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను. స్థానికుల సంతకాలతో కూడిన లేఖను జతపరచడమైనది.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.106, తేది.19-01-2019 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

80/503- 28వ డివిజన్ పరిధిలోని (స్వాతి రోడ్డు) క్రాంబ్వే రోడ్డునకు ఆనుకొని ఉన్న గేట్ జిమ్ ప్రక్కన గల రోడ్డుకు **"కాసుల గురువిశెట్టి రోడ్డు"** గా నామకరణం చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యండి.నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

81/504- విజయవాడ నగరపాలక సంస్థలో గల 59 డివిజన్ల యందు దిగువ, మధ్య తరగతి కుటుంబాల వారు చాలా సంవత్సరాల క్రితం వారసత్వంగా గానీ, కొనుగోలు ద్వారా గానీ 200 గజాల లోపు స్థలాలు కలిగి ఉన్న దిగువ, మధ్య తరగతి కుటుంబాలు పక్కా గృహ నిర్మాణాలు చేపట్టకుండా తాత్కాలిక నిర్మాణములో నివాసం ఉంటున్నారు. వారు పక్కా గృహ నిర్మాణాల అనుమతి కొరకు ప్రస్తుత గవర్నమెంట్ వాల్యూ విజయవాడ నగరములో విపరీతముగా పెరగడం వలన 14% లే-అవుట్ ఛార్జీలు కట్టటం వీరికి అధిక భారమవుతున్నది. గృహ నిర్మాణ ఖర్చు కంటే ఈ 14% ఛార్జీలే అధికమవుతున్నాయి. కావున, వీరిలో చాలామంది పక్కా గృహ నిర్మాణాలు చేపట్టలేక ఇబ్బంది పడుచున్నారు. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ అమలు చేయుచున్న BPS విధానము వలననే 14% ఛార్జీలు

కొనుగోలు సమయములో రిజిస్ట్రేషన్ చేసిన తేదీలో అమలులో ఉన్న గవర్నమెంట్ ధరల ప్రకారం 14% లే-అవుట్ ఛార్జీలు యుద్ధ ప్రాతిపదికన అమలుపరచి మధ్య తరగతి కుటుంబాల వారికి పక్కా గృహ నిర్మాణాలకు అవకాశం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

82/505- విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ గారి పాలనలో నగరపాలక సంస్థ వాటర్ మరియు డ్రైనేజీ ఛార్జీలు ప్రతి సంవత్సరం 7% చొప్పున పెంచుతున్న ఛార్జీలను వెంటనే రద్దు పరచాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ది.25-01-2019 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

***

83/506- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఓఎంసి సర్కిల్, ఎపి ట్రాన్స్కో, గుణదల, విజయవాడ వారు, గుణదల సబ్ స్టేషన్ నుండి మొగల్రాజపురం సబ్ స్టేషన్ వరకు 132 కె.వి. mm X LPE U/G రాగి కేబుల్ (డబుల్ సర్క్యూట్) సుమారు 6.75 కిలో మీటర్ల పొడవు వేయడానికి Lr.No.SE/OMC/VJA/DE(Tr)/ADE(T-2)/AE-4/F-73(h)/D.No.572/18 dt.18-04-2018 ద్వారా అనుమతిని కోరియున్నారు. దీని ప్రకారం, ఏలూరు రోడ్డు ఇ.యస్.ఐ జంక్షన్ నుండి హరిజనవాడ రోడ్డు మీదుగా, లయోలా కాలేజి రోడ్డు, విజయనగర కాలనీ జంక్షన్, క్రీస్తురాజపురం రోడ్డు, ఎ.యస్.రామారావు రోడ్డు, సిద్ధార్థ ఆర్ట్స్& సైన్స్ కాలేజి, ఆర్.ఆర్ చికెన్, జమ్మి చెట్టు సెంటర్, మధు జంక్షన్, శిఖామణి సెంటర్, రెడ్ సర్కిల్, గోపాల రెడ్డి రోడ్డు ద్వారా, తవ్విన రోడ్డును పునర్నిర్మాణము చేయుటకు రూ.3,13,65,066/-లతో అంచనా తయారు చేయబడింది. సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎపి ట్రాన్స్కో వారు ఈ మొత్తాన్ని చెల్లించియున్నారు మరియు VMC అధికార పరిధిలో కేబుల్ వేయుటకు అనుమతిని కోరియున్నారు.

ప్రస్తుతము, SC SP నిధులతో, క్రీస్తురాజపురం రోడ్డు అమ్మ కళ్యాణమండపం నుండి మైత్రినగర్ జంక్షన్ వరకు రూ.700.00 లక్షలతో శ్రీ రాఘవ ప్రాజెక్ట్ కనస్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ద్వారా తారు రోడ్డు నిర్మించుట జరుగుచున్నది.

అందువలన మిగిలిన భాగం అనగా ఏలూరు రోడ్డు ఇ.యస్.ఐ జంక్షన్ నుండి హరిజనవాడ రోడ్డు మీదుగా లయోలా కాలేజిరోడ్డు, విజయనగర కాలనీ జంక్షన్ వరకు ఒక భాగము మరియు అమ్మ కళ్యాణమండపం నుండి ఎ.యస్.రామారావు రోడ్డు, సిద్ధార్థ ఆర్ట్స్& సైన్స్ కాలేజి, ఆర్.ఆర్ చికెన్, జమ్మి చెట్టు సెంటర్, మధు జంక్షన్, శిఖామణి సెంటర్, రెడ్ సర్కిల్, గోపాల రెడ్డి రోడ్డు మీదుగా స్టేట్ గెస్ట్ హౌస్ ప్రక్కగల 132/33 KV GIS సబ్ స్టేషన్ వరకు త్రవ్విన రోడ్డు భాగమును తారు రోడ్డుగా నిర్మించుటకు మరియొక భాగముతో, అంచనాలు ఈ క్రింది విధముగా తయారుచేయుట జరిగినది.

| Sl. No. | Name of the work | Est. Cost |
|---|---|---|
| 1 | Restoration of Trench portion with BT pavement by hot mix process from Amma Kalyanamandapam via AS Rama Rao Road, PB Siddharatha Arts & Science college junction, RR chicken Junction, Jammichettu Circle, Madhu Chowk, Sikhamani centre, Red Circle, Gopal Reddy Road upto 132/33 KV GIS Sub Station at Moghalrajapuram (Rc.EE3 -144611) | ₹ 145.26 lakhs |
| 2 | Restoration of Trench portion with BT pavement by hot mix process from Eluru Road, ESI Junction, Harizanawada road, Layola College road upto Vijayanagar colony Junction. (Rc.EE3 -144610) | ₹ 81.84 lakhs |

కావున, ఎపి .ట్రాన్స్ కో వారిచే త్రవ్వబడుచున్న రోడ్డు భాగములను తారు రోడ్డుగా పునర్నిర్మించుటకు తయారు చేసిన పై అంచనాలను ఎ.పి.ట్రాన్స్ కో సూపరింటెండింగ్ ఇంజనీరు వారు చెల్లించిన మొత్తం రూ.3,13,65,066/-ల నుండి చేపట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి ప్రతిపాదన చదవడమైనది.

(Rc.EE3-144610/2018)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**Council Supplementary Agenda – U/s.88(J) Jan-2019**

## విజయవాడ నగపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

## ది.25-01-2019 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

***

84/507- ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.ఎస్. నెం.6, ఫైనాన్స్ (పెన్షన్-I) డిపార్టుమెంటు, తేది.12-01-2019 నందు 70వ సంవత్సరముల వయస్సు దాటిన పింఛనుదార్లుకు పింఛనుపై చెల్లించు ఏజ్ అలవెన్సును ఈక్రింద తెలిపిన విధముగా చెల్లించుటకు, ఉత్తర్వులను జారీ చేస్తూ, సదరు ఉత్తర్వు వెంటనే అమలులోనికి వచ్చే విధముగా మరియు విజయవాడ నగర పాలక సంస్థలోని అర్హత కలిగిన అందరు పింఛనుదార్లకు వర్తింపచేయు విధముగా ఆదేశములు జారీ చేసినారు.

1) 70వ సంవత్సరము వయస్సు పూర్తి అయిన నాటి నుండి 75వ సంవత్సరము వరకుగల పింఛనుదార్లుకు వారికి చెల్లించబడుచున్న పింఛనుపై 10% అదనపు పింఛనును చెల్లించుటకు,
2) 75వ సంవత్సరము వయస్సు పూర్తి అయిన నాటి నుండి 80వ సంవత్సరము వరకుగల పింఛనుదార్లుకు వారికి చెల్లించబడుచున్న పింఛనుపై 15% అదనపు పింఛనును చెల్లించుటకు,
3) 80వ సంవత్సరము వయస్సు పూర్తి అయిన నాటి నుండి 85వ సంవత్సరము వరకుగల పింఛనుదార్లుకు వారికి చెల్లించబడుచున్న పింఛనుపై 20% అదనపు పింఛనును చెల్లించుటకు,
4) 85వ సంవత్సరము వయస్సు పూర్తి అయిన నాటి నుండి 90వ సంవత్సరము వరకుగల పింఛనుదార్లుకు వారికి చెల్లించబడుచున్న పింఛనుపై 25% అదనపు పింఛనును చెల్లించుటకు,
5) 90వ సంవత్సరము వయస్సు పూర్తి అయిన నాటి నుండి 95వ సంవత్సరము వరకుగల పింఛనుదార్లుకు వారికి చెల్లించబడుచున్న పింఛనుపై 30% అదనపు పింఛనును చెల్లించుటకు,
6) 95వ సంవత్సరము వయస్సు పూర్తి అయిన నాటి నుండి 100వ సంవత్సరము వరకుగల పింఛనుదార్లుకు వారికి చెల్లించబడుచున్న పింఛనుపై 35% అదనపు పింఛనును చెల్లించుటకు,
7) 100వ సంవత్సరము వయస్సు పూర్తి అయిన నాటి నుండిగల పింఛనుదార్లుకు వారికి చెల్లించబడుచున్న పింఛనుపై 50% అదనపు పింఛనును చెల్లించుటకు,

కావున, ప్రభుత్వము వారు జి.ఓ.యం.ఎస్. నెం.6, తేది.12-01-2019 నందు జారీచేసిన ఉత్తర్వులలో సూచించినట్లు, ఏజ్ అలవెన్సును విజయవాడ నగర పాలక సంస్థలోని అర్హత కలిగిన అందరు సర్వీసు పించనుదార్లకు మరియు కుటుంబ పించనుదార్లకు వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-101673/2019).

85/508- G.O.Ms.No.151 Fin (HR.I.Plg & Policy) డిపార్టుమెంటు తేది.08-08-2016 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు జారీ చేయబండిన G.O.Rt.No.885, తేది.17-09-2018 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు ఆంధ్రప్రదేశ్ వారి సర్క్యులర్ నెం.12033/19/2018/M-3, తేది.08-12-2018, తేది.08-12-2018 మరియు సర్క్యులర్ నెం.12033/16/2018/M-3, తేది.11-01-2019 లను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ యందు వివిధ శానిటరీ డివిజన్ లలో పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు కేటాయించిన 3274 మందికిగాను 2984 మంది డ్వాక్వా / సి.ఎమ్.ఇ.పై వర్కర్లు విధులను నిర్వహించుచున్నారు. ప్రభుత్వం వారు జారీ చేసిన G.O.Ms.No.151 Fin (HR.I.Plg & Policy) డిపార్టుమెంటు, తేది.08-08-2016 మరియు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు ప్రిన్సిపాల్ సెక్రటరీ వారిచే జారీ చేయబండిన G.O.Rt.No.885, తేది.17-09-2018ల ప్రకారము అర్బన్ లోకల్ బాడీలలో పని చేసే పబ్లిక్ హెల్త్ వర్కర్లు (డ్వాక్వా / సి.ఎమ్.ఇ.పై వర్కర్లు) వేతనములను నెలకు రూ.11,000/-ల నుండి రూ.12,000/-లకు పెంచుతూ సదరు మొత్తమును అర్బన్ లోకల్ బాడీలే జనరల్ ఫండ్స్ నుండి చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

కావున G.O.Ms.No.151, తేది.08-08-2016 Fin. (HR.I.Plg & Policy) ఉత్తర్వులు అమలు చేయుటకు గాను మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారిచే జారీ చేయబండిన G.O.Rt.No.885, తేది.17-09-2018 ఉత్తర్వులను రికార్డు చేసి అమలు చేయు నిమిత్తము మరియు సదరు పెంచిన డిఫరెన్స్ వేతనము రూ.1,000/- + ESI (4.75%) 48/- + (13%) 130/- = 1178/-లు x 2984 మందికి నెలకు రూ.35,15,152/-లు ఖర్చు అగును.

ది.04-07-2017 నుండి అరియర్స్ చెల్లించవలసినదిగా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు Roc.No.12033/19/2018-M3, Dt.08-12-2018న జారీ చేసిన సర్క్యులర్ ప్రకారము ది.04-07-2017 నుండి డిసెంబర్-2018 వరకు అరియర్స్ ను లెక్కించగా రూ.4,14,45,158/-లుగా వచ్చినది.

సదరు అరియర్స్ ను వెంటనే 50% చెల్లించవలసినదిగా Roc.No.12033/16/2018-M3, Dt.11-01-2019 గల సర్క్యులర్ జారీ చేసినారు. రియల్ టైమ్ మోనిటరింగ్ సిస్టమ్ (RTMS) ద్వారా అధికారులు లెక్కింపగా వచ్చిన డేటా ప్రకారము బాలన్స్ అరియర్స్ 50% అవుట్ సోర్స్ పబ్లిక్ హెల్త్ వర్కర్లకు చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జరీ చేసినారు.

జనవరి-2019 నుండి ది.31-03-2019 వరకు అవుట్ సోర్స్ పబ్లిక్ హెల్త్ వర్కర్లకు పెంచిన వేతనము రూ.35,15,152/-లు X 3=1,05,45,456/-లు మరియు అరియర్స్ రూ.4,14,45,158/-లు మొత్తము రూ.5,19,90,614/-లను చెల్లించుటకు అదనముగా అగు వ్యయము మొత్తములను మంజూరు చేయుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F15-113014/2015)

86/509- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన రహదారులైన మహాత్మాగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను (24x7) 56 కిలో మీటర్ల యందు పరిశుభ్రముగా చేయుటకుగాను అనగా లిట్టర్ ఫ్రీ జోన్ క్రింద చెత్త రహితముగా ఉంచుటకు గాను స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.433, తేది.31-10-2018న అనుమతి ఇచ్చినారు. సదరు తీర్మానము ననుసరించి టెండర్లను ఆహ్వానించగా శ్రీమతి వి.చంద్రమ్మ లిట్టర్ ఫ్రీ జోన్ కు 74 రోజులకు టెండర్ ని పొందగా సదరు టెండరు కాలము ది.13-01-2019 నాటికి పూర్తి అయినది.

కావున లిట్టర్ ఫ్రీ జోన్ కు సంబంధించిన పారిశుద్ధ్య పనుల నిర్వహణకుగాను 150 మంది వర్కర్ల ఆవశ్యకత ఉన్నందున 4 నెలల 15 రోజుల పాటు 150 మంది వర్కర్లను సప్లై చేయుటకు గాను టెండర్లను "ఇ" ప్రోక్యూర్ మెంట్ ద్వారా ఆహ్వానించుటకు గాను క్రింద పట్టికలో చూపబడిన అంచనా చేయబడినది.

| | | | | |
|---|---|---|---|---|
| 150X4.5 Months ( 135 days)= 20,250 man days 150 X30 X4.5=20,250 | ఒక వర్కరునకు ఒక నెలకు | రూ.11000.00 | మొత్తము 4.5 నెలలకు 150 X11000 X 4.5 | 74,25,000 |
| Sub Total Amount Rs. | | | | 74,25,000 |
| Add ESI Employer Share @ 4.75% Add EPF Employer Share @ 13.00% | | | | 13,17,938 |
| Provision for Contract Commission @ 5% | | | | 371,250 |
| TOTAL | | | | 91,14,188 |
| Or Say | | | | 92,00,000 |

కావున సదరు పని నిమిత్తము అంచనా తయారు చేయగా రూ.92,00,000/-లు (అక్షరాలా తొంబై రెండు లక్షల రూపాయలు మాత్రమే) అవసరమగుచున్నవి. కావున సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-116750/2018)

87/510- శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు చైర్మన్ ప్రజా ఫిర్యాదుల కమిటీ25 ,వ డివిజన్ కార్పొరేటర్ గారు వారి యొక్క ప్రతిపాదన నందు 1-8-10.వ డివిజన్ మల్లికార్జునపేట లోని డోర్ నెం25 నుండి వరకు గల సందుకు ప్రజల కోరిక నిమిత్తమై జగిలింకి ర 18-8-10ామస్వామి వీధిగా పేరును నామకరణం చేయు ప్రతిపాదనను కౌన్సిల్ వారి ముందుంచగా సదరు ప్రతిపాదనను తేది 102/102.No.R.C.0-40 స్పోర్ట్స్ కమిటీ వారికి & నందు ట్రాఫిక్ 2016-4 సిఫార్సు చేయబడినది.

ట్రాఫిక్ 11/2,10/1.స్పోర్ట్స్ కమిటీ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం & తేది 2016-12-28.నందు సదరు ప్రతిపాదన ను వాయిదా వేయుచూ ఆఫీసువారి రిమార్కులతో తదుపరి సమావేశం నందు ఉంచవలసిందిగా తీర్మానించి యున్నారు.

ఆఫీస్ వారి రిమార్కులుతో సదరు ప్రతిపాదన ను ట్రాఫిక్ స్పోర్ట్స్ కమిటీ వారి & స్పోర & ముందుంచగా ట్రాఫిక్ోట్స్ కమిటీ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం29., తేది-6-5. 2017నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచు ఆఫీసువారి రిమార్కులతో కౌన్సిల్ వారిముందుంచవలసినదిగా తీర్మానించి యున్నారు.

సదరు వీధికి ఎటువంటి పేరు లేదని సంబంధిత బి1.ఓ. గారి రిమార్కులలో తెల్పియున్నారు25 .వ డివిజన్ మల్లికార్జునపేట లోని డోర్ నెం 1-8-10.నుండి 18-8-10 వరకు గల సందుకు జగిలింకి రామస్వామి వీధిగా పేరును నామకరణం చేయుటకు ఏటువంటి .అభ్యంతరం లేదని తెలియ చేయుచు లేఖలు అందచేసియున్నారు

కనుక 1-8-10.వ డివిజన్ మల్లికార్జునపేట లోని డోర్ నెం25నుండి 18-8-10 వరకు గల సందుకు జగిలింకి రామస్వామి వీధిగా నామకరణంనకు సంబంధించి కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ వారి సూచన చదవడమైనది.

(Rc.G5-104496/17)

88/511- విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రస్తుతము ఖాళీ అయిన మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్ మరియు అడిషనల్ అకౌంటెంట్ పోస్టులు మరియు భవిష్యత్తులో ఖాళీ అగు పోస్టులను భర్తీ చేసుకొనుటకు గాను ఫీడర్ కేటగిరి అయిన సూపరింటెండెంట్ కేడర్ నందలి ప్యానల్ ను ఆమోదించిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.**145**, ది.**13-08-2018** ను చదవడమైనది.

తదనంతరము, శ్రీమతి ఎస్.విజయలక్ష్మి, సూపరింటెండెంట్ వారు G.O.Ms.No.26 Social Welfare (ROR.1) Department, dt.20-02-2009 ప్రకారము, సుపెరింటెండెంటు

హోదాలో తను జాయిన్ అయిన తేదీ నుండి సీనియారిటీ పరిగణన లోనికి తీసుకొని (Consequential) సీనియారిటీ ప్రకారము తన పేరును సీనియారిటీ లిస్టు నందు సరియైన స్థానము నందు ఉంచుతూ సవరించవలసినదిగా కోరియున్నందున, ప్యానల్ ను సదరు G.O. ప్రకారము పరిణామాత్మక (Consequential) సీనియారిటీని అనుసరించి ప్యానల్ ను సవరించిన యెడల ప్యానల్ లో ఉన్న మిగిలిన అభ్యర్ధుల స్థానములు ప్రభావితమగుచున్నందున, సదరు ప్యానల్ లోని అందరు అభ్యర్ధులకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలియజేయవలసినదిగా కోరుతూ కమ్యూనికేట్ చేయడమైనది. సదరు సవరించు సీనియారిటీ లిస్టును పురస్కరించుకొని, శ్రీ జి.ఆంజనేయులు, సూపరింటెండెంట్ వారు తనకు సూపరింటెండెంట్ గా పదోన్నతి కల్పించినపుడు రూల్ అఫ్ రిజర్వేషన్ ప్రకారము తనను SC కేటగిరికి నిర్దేశించిన రోస్టర్ పాయింట్ నెం.27 నందు పదోన్నతి కల్పించిన విషయమును పరిగణనలోకి తీసుకొని, సీనియారిటీ లిస్టు నందు తన స్థానమును G.O.Ms.No.26 Social Welfare (ROR.1) Department, dt.20-02-2009 ప్రకారము సవరించవలసినదిగా అభ్యంతరము తెలిపినారు.

G.O.Ms.No.26 Social Welfare (ROR.1) Department, dt.20-02-2009 ప్రకారము రూల్ అఫ్ రిజర్వేషన్ ననుసరించి పదోన్నతి పొందిన యెడల సదరు అభ్యర్ధుల సీనియారిటీని వారు పదోన్నతి పొందిన తీదీ నుండి అనగా (Consequential) సీనియారిటీని పరిగణనలోకి తీసుకొనవలసియున్నది.

అందుపై, సూపరింటెండెంట్ హోదాలోని సీనియారిటీ లిస్టు నందు శ్రీమతి ఎస్.విజయలక్ష్మి, సూపరింటెండెంట్ వారి పేరును 2వ స్థానములో అనగా శ్రీమతి బి.లక్ష్మి తదుపరి మరియు శ్రీ యస్.వి.యస్.ప్రసాద్ వారి ముందు ఉంచుతూ మరియు శ్రీ జి.ఆంజనేయులు, సూపరింటెండెంట్ వారి పేరును 6వ స్థానములో అనగా శ్రీ పి.రామతీర్ధ తదుపరి మరియు శ్రీమతి పి.కల్యాణి వారి ముందు ఉంచుతూ ఈ క్రింద తెలిపిన విధముగా సీనియారిటీ లిస్టును సవరించడమైనది.

| *Sl. No.* | *Name of the Employee* | *Present Desig-nation* | *Date of Birth* | *Date of Appointment as Superin-tendent* | *Social Status* | *Educational Qualification* | *Whether Account Test passed* | *Whether Disciplinary Cases pending* | *Remarks* | *Brief of the Charge* |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 / 5469 | Smt B.Lakshmi | Supdt. | 15-06-1975 | 31-12-2010 | ST | Intermediate | Passed | - | Got promotion as Supdt. To fulfil adequacy at Roster Point No.8 of ST representation. | |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 2/ 3501 | S.Vijayalakshmi | Supdt. | 15-11-1958 | 31-12-2010 | SC | M.A. | Passed | - | Got promotion as Supdt. To fulfil adequacy at Roster Point No.22 of SC(W) representation. | |
| 3/ 0013 | NVS Prasad | Accountant | 01-04-1962 | 25-04-2011 | OC | SSC | Passed | Charges pending C1-107970/ 2017 ENo. 146331, Dt.31-03-2017 | **Already promoted as Accountant** | Not circulating the files through e-Office. Not follow the instruction of the EA regarding closed files to the Old Record Room only after closing of the connected files through e-Office. |
| 4 / 0122 | Sri M.Rajkumar | Supdt. | 02-03-1962 | 06-12-2012 | BC-D | Inter | Passed | Charges Pending C1-131365/2015, ENo. 12925, Dt.04-10-2015 | | Irregularities in lease of new K.G. Market Cellar Parking. |
| 5/ 3533 | Sri P.Ramatheerdha | Supdt. | 04-01-1959 | 27-08-2014 | OC | SSC , ITI | Passed | Charges Pending C1-126446/ 16 ENo. 84138, Dt.18-01-17 | Under Leave from 20-06-2016. | Without sanction of leave he went to abroad. |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 6/ 3485 | Sri G.Anjaneyulu | Supdt. | 15-06-1959 | 28-08-2014 AN | SC | B.A., L.L.B. | Passed | Charges Pending 1) C1-151452/2010 Eno. 14372, Dt.06-09-2012. 2) C1-131399/ 2011 | The Hon'ble A.P.A.T. issued Interim Order in O.A. No. 2031/ 2018, Dt.18-01-18 to consider the individual for promotion without reference to the Charge Memos in disciplinary proceedings. | 1) He had not processed the file for placing before standing committee and also for referring the matter to the District Level Committee for the purpose of providing job on compassionate grounds. 2) For non separation of disciplinary case file as instructed by the then Commissioner. |
| 7/ 3471 | Smt. P.Kalyani | Supdt. | 21-04-1961 | 27-08-2014 AN | OC | BA | Passed | Charges Pending | Charges Pending C1-107970/2017 ENo-146331, Dt.31-03-2017. | Not circulating the files through e-Office. Not follow the instruction of the EA regarding closed files to the Old Record Room only after closing of the connected files through e-Office. |
| 8/ 3474 | Sri C.Venkateswara Rao | Supdt. | 23-03-1962 | 30-08-2014 | BC-B | B.Sc., M.A., L.L.B., L.L.M. | Passed Also passed Account Test for Subordinate Officers Part-I & II | No | | - |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 9/ 3475 | Sri D.Venkates wara Rao | Supdt. | 14-03-1963 | 30-08-2014 | OC | B.Com | Passed | No | | - |
| 10/ 3477 | Sri B.Srinivasa Rao | Supdt. | 15-04-1965 | 30-08-2014 | BC-D | M.A. | Passed | No | | - |

మేనేజర్ మరియు రెవిన్యూ ఆఫీసర్ పోస్టులను పదోన్నతిపై భర్తీ చేసుకొనుటకు ప్రభుత్వము వారు అనుమతిస్తూ మెమో నెం.17954/D2/2013-2, Dt.21-12-2013 నందు జారీ చేసిన ఆదేశముల ననుసరించి కమీషనర్ అండ్ డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు వారి లేఖ Roc.No.2803/2011/K3, dt.30-12-2013 నందు మేనేజర్ / రెవిన్యూ ఆఫీసర్ పోస్టులను పదోన్నతిపై భర్తీ చేసుకొనుటకు అనుమతిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను జతపరచడమైనది.

కావున, సదరు సవరించిన సీనియారిటీ లిస్టు ప్రకారము ఉంచిన ప్యానల్ ను ఆమోదము కొరకు మరియు ప్రభుత్వము వారి ఆదేశముల ప్రకారము మేజేజర్ / రెవిన్యూ ఆఫీసర్ పోస్టులను పదోన్నతిపై భర్తీ చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ, పై ప్యానల్ లోని వ.నెం.2 నందు పేర్కొన్న శ్రీమతి యస్.విజయలక్ష్మి గారు ది.30-11-2018 నాటికి పదవీ విరమణ పొందుచున్న, అర్హత ప్రకారము వారే ప్రధమ స్థానములో ఉన్నందున, వారికి ది.30-11-2018 నాడు పై సవరించిన ప్యానల్ ప్రకారము కౌన్సిల్ వారి అనుమతి లోబడి పదోన్నతి ఉత్తర్వులను జారీ చేయడమైనది. మరియు ఆమె ది.30-11-2018వ తేదీన పదవీ విరమణ చేసినందున, వ.నెం.6 నందు పేర్కొన్న శ్రీ జి.ఆంజనేయులు, సూపరింటెండెంటు గారిని రెవిన్యూ ఆఫీసర్ గాను మరియు వ.నెం.8 పేర్కొన్న శ్రీ సి.వెంకటేశ్వర రావు, సూపరింటెండెంటు గారిని మేనజర్ గాను పదోన్నతి కల్పిస్తూ ది.17-01-2019వ తేదీన పై ప్యానల్ లోని అర్హత ప్రకారము కౌన్సిల్ వారి అనుమతికి లోబడి, పదోన్నతి ఉత్తర్వులను జారీ చేయడమైనది. కావున సదరు చయను ర్యాటిపై చేయుటకు మరియు సదరు ప్యానల్ ను ఆమోదము కొరకు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(C1-134922-18 E.No.624470)

89/512- ప్రభుత్వము వారు రివైజ్డు పే స్కేల్, 2015 ననుసరించి ది.02-06-2014 నుండి ది.31-03-2015 వరకు గల కాలమునకు ఉద్యోగులకు మరియు పింఛనుదారులకు PRC-2015కు సంబంధించి చెల్లించవలసిన బకాయిలను చెల్లించుటకుగాను G.O.Ms.No.98, Finance (PC, TA) Dept., Dt.26-06-2018న గల ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

సదరు G.O. నందు ది.02-06-2014 నుండి ది.28-02-2015 వరకు, GPF ఖాతాలు కలిగిన ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలను వారి వారి PF ఖాతాలకు జమచేసి మార్చి-2015 గల కాలమునకు సంబంధించిన బకాయిని నవంబర్-2018వ నెలలో నగదు రూపములో చెల్లించుటకు మరియు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ నందు గల ఉద్యోగులకు జులై-2018వ నెలలో వారి వారి PRAN అకౌంట్స్ కు వారికి రావలసిన

మొత్తములో 10% జమచేసి మిగిలిన 90% మొత్తమును నగదు రూపములో 3 వాయిదాలలో (సెప్టెంబర్ -1, అక్టోబర్-1 మరియు నవంబర్-1న) చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు.

విజయవాడ నగరపాలక సంస్థలో పని చేయు మినిమమ్ టైమ్ స్కేల్ సిబ్బంది తమకు GPF/CPS అకౌంట్స్ లేనందున ది.02-06-2014 నుండి ది.31-03-2015 వరకు గల కాలమునకు సంబంధించి PRC-2015 కు సంబంధించిన ఎరియర్స్ నగదు రూపములో చెల్లించవలసినదిగా అభ్యర్ధించినారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థలో G.O.Ms.No.823 MA&UD Dept., Dt.28-11-2008 & G.O.Rt.No.523 MA&UD Dept., Dt.17-05-2011 గల ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము Pay + DA డ్రా చేయు Minimum Time Scale సిబ్బందికి మరియు G.O.Rt.No.405 MA&UD Dept., Dt.30-03-2012 గల ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము HRA & Increments డ్రా చేయు టైమ్ స్కేల్ డ్రైవర్స్ కు ది.02-06-2014 నుండి ది.31-03-2015 వరకు గల కాలమునకు సంబంధించిన PRC-2015 ఎరియర్స్ ను నగదు రూపములో చెల్లించుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C5-101046/2019)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.25-01-2019 శుక్రవారము ఉదయము గం.10.30 ని.లకు జరిగిన**
**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

1. శ్రీ కోనేరు శ్రీధర్, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీమతి దేవినేని అపర్ణ
3. శ్రీ బొప్పన భవకుమార్
4. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
5. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
6. శ్రీమతి షేక్ సహేరా బాను
7. శ్రీమతి దోమకొండ జ్యోతి
8. శ్రీ జాస్తి సాంబశివరావు
9. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
10. శ్రీమతి వీరంకి కృష్ణ కుమారి
11. శ్రీమతి కొత్త రమాదేవి
12. శ్రీ చెన్నుపాటి గాంధీ
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ కావటి దామోదర రావు
15. శ్రీ మద్దా శివ శంకర్
16. శ్రీమతి చోడిశెట్టి సుజాత
17. శ్రీమతి వీరమాచనేని లలిత
18. శ్రీమతి కోసూరు శైలజ
19. శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి
20. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
21. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు.
22. శ్రీ గుండారపు హరిబాబు
23. శ్రీ షేక్ హబీబుల్లా
24. శ్రీ యేదుపాటి రామయ్య
25. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
26. శ్రీమతి గుర్రం కనకదుర్గ
27. శ్రీమతి నాగోతి నాగమణి
28. శ్రీ వెణుతురుమిల్లి హరనాధస్వామి
29. శ్రీమతి సుకాశి సరిత
30. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
31. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
32. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
33. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
34. శ్రీ షేక్ ఆసిఫ్
35. శ్రీమతి పైడిమాల సుభాషిణి
36. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
37. శ్రీ కాకు మల్లికార్జున యాదవ్
38. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
39. శ్రీ గండూరి మహేష్
40. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
41. శ్రీ బుల్లా విజయకుమార్
42. శ్రీమతి కోటిబోయిన దుర్గాభవాని
43. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
44. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
45. శ్రీమతి పిరియా జగదాంబ
46. శ్రీమతి బుగతా ఉమామహేశ్వరి
47. శ్రీ నందెపు జగదీష్
48. శ్రీమతి పైడి తులసి
49. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీ మహ్మద్ ఫాతుల్లా
2. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
3. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
4. శ్రీ కోలపల్లి గణేష్
5. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

| | |
|---|---|
| 1/424 | ధృవీకరించడమైనది. |
| 2/425 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/426 | స్మార్ట్ పార్కింగు ఇండియా ప్రయివేటు లిమిటెడ్ వారి వద్ద నుండి మిగిలిన రూ.45.00 లక్షలను తక్షణమే వసూలు చేయవలసినదిగాను ఎటువంటి పేరు మార్పిడి జరుపరాదని తీర్మానించడమైనది.<br>పై అంశము నందు శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ మరియు వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు డిసెంట్ నోటును ఈ క్రింది విధముగా యిచ్చియున్నారు:<br>"స్మార్ట్ పార్కింగ్ వారు వసూలు చేస్తున్న వాహనముల ఫీజులు 3 గంటలకు ద్విచక్రవాహనములకు రూ.10/-లు, ఆటోకు రూ.20/-, నాల్గు చక్రములకు రూ.30/-లు అయితే మిగిలిన గంటలకు గంటకు రూ.10/-, రూ.15/-, రూ.20/-లు వసూలు చేయుచున్నారు. వాటిని తగ్గించే దిశగా తీర్మానించవలెనని" డిసెంట్ నోటు యిచ్చియున్నారు. |

| | |
|---|---|
| | పై అంశము నందు శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ మరియు సి.పి.ఐ(యం.) సభ్యురాలు సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 4/427 | ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తూ సభ్యుల లిస్టు జతపరచి ఆమోదించడమైనది. |
| 5/428 | ఆమోదించడమైనది. |
| 6/429 | ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 7/430, 15/438 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 8/431 | త్రిసభ్య కమిటీ నివేదికను 10 రోజులలో మేయరు గారికి సమర్పించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 9/432 | తగు చర్యలు చేపట్టవలసినదిగా అధికారులను కోరడమైనది. |
| 10/433, 51/474, 82/505 | గతములో చేసిన తీర్మానములతోపాటుగా, తక్షణమే పెంచిన 7 శాతము మంచినీటి చార్జీలను రద్దు చేస్తూ జనవరి 2019 నుండి అమలు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 11/434 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 12/435 | కుట్టు మిషన్లను 10 రోజులలో పంపిణీ చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 13/436 | స్టార్మ్ వాటర్ డ్రెయిను పథకములో చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 14/437 | ఆమోదించడమైనది. |
| 16/439 | ఆమోదించడమైనది. |
| 17/440 | ఆమోదించడమైనది. |
| 18/441 | ఆమోదించడమైనది. |
| 19/442 | ఆమోదించడమైనది. |
| 20/443 | ఆమోదించడమైనది. |
| 21/444 | ఆమోదించడమైనది. |
| 22/445 | ఆమోదించడమైనది. |
| 23/446 | ఆమోదించడమైనది. |
| 24/447 | ఆమోదించడమైనది. |
| 25/448 | ఆమోదించడమైనది. |
| 26/449 | ఆమోదించడమైనది. |
| 27/450 | ఆమోదించడమైనది. |
| 28/451 | ఆమోదించడమైనది. |
| 29/452 | పనులు జరుగుచున్నందున ఈ ప్రతిపాదన పై తీర్మానము అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 30/453 | ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినందున పట్టాలు రిజిష్ట్రేషను జరుగుచున్నందున ఈ ప్రతిపాదన పై తీర్మానము అవసరము లేదని తెలియచేయడమైది. |
| 31/454 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఈ అంశము ఉన్నందున ఈ అంశము పై తీర్మానము అవసరము లేదని తీర్మానించడమైనది. |
| 32/455 | అర్హులైన లబ్ధిదారులు అందరికి ఫించను మంజూరు చేయబడుచున్నందున ఈ అంశము పై తీర్మానము అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 33/456 | ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయుచున్నందున ఈ ప్రతిపాదన పై తీర్మానము అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 34/457 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 35/458 | హౌసింగు బోర్డు వారితో చర్చలు జరిపి తగు చర్యలు చేపట్టవలసినదిగా అధికారులను కోరుతూ తీర్మానించడమైనది. |
| 36/459 | 2019 నూతన బడ్జెటులో కార్పోరేటరు బడ్జెటు నుండి పనులను చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 37/460 | శాసన సభ్యులు మేయరుగారికి ధన్యవాదములు తెలుపుతూ వక్ఫ్ బోర్డు నిధుల నుండి షాదిఖానా పనులను చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 38/461 | అమోదించడమైనది. |
| 39/462 | అమోదించడమైనది. |
| 40/463 | బృందావన కాలనీలోని 40-15/1-5 ప్రక్కన గల నగరపాలక సంస్థ 100 చ.గ.ల స్థలములో ప్రతిపాదనలో తెలిపిన 40 చ.గ.లు కాకుండా పూర్తిగా 100 చ.గ.లు విద్యుత్ సబ్ స్టేషను నిర్మాణము కొరకు కేటాయిస్తూ తీర్మానించడమైనది. |
| 41/464 | తగు చర్యలు చేపట్టవలసినదిగా అధికారులను కోరడమైనది. |
| 42/465, 43/466, 44/467 | అమృత్ పథకములో చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 45/468 | ఆమోదించడమైనది. |
| 46/469 | ఆమోదించడమైనది. |
| 47/470 | ఆమోదించడమైనది. |
| 48/471 | ప్రస్తుత ప్రతిపాదనపై తీర్మానము సాధ్యము కాదని గతములో చేసిన తీర్మానమునే అమలుచేయవలసినదిగా తీర్మానించడమైనది.<br>పై అంశమునందు శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబర్ సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 49/472 | ఆమోదించడమైనది. |
| 50/473 | ప్రతిపాదన ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |
| 52/475 | తగు చర్యలు చేపట్టవలసినదిగా అధికారులను కోరడమైనది. |
| 53/476 | 010 అమలు దిశగా చర్యలు జరుగుచున్నందున ఈ అంశము పై తీర్మానము అవసరము లేదని తీర్మానించడమైనది. |
| 54/477 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 55/478 | డివిజనులో పనులు జరుగుచున్నందున ఈ అంశముపై తీర్మానము అవసరము లేదని తీర్మానించడమైనది. |
| 56/479 | ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా కోరడమైనది. |
| 57/480 | ఆమోదించడమైనది. |
| 58/481 | ఆమోదించడమైనది. |
| 59/482 | ఆమోదించడమైనది. |
| 60/483 | ఆమోదించడమైనది. |
| 61/484 | ఆమోదించడమైనది. |
| 62/485 | ఆమోదించడమైనది. |
| 63/486 | ఆమోదించడమైనది. |
| 64/487 | ఆమోదించడమైనది. |
| 65/488 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 66/489 | ఆమోదించడమైనది. |
| 67/490 | ఆమోదించడమైనది. |
| 68/491 | ఆమోదించడమైనది. |
| 69/492 | ఆమోదించడమైనది. |
| 70/493 | ఆమోదించడమైనది. |
| 71/494 | ఆమోదించడమైనది. |
| 72/495 | ఆమోదించడమైనది. |
| 73/496 | ఆమోదించడమైనది. |
| 74/497 | ఆమోదించడమైనది. |
| 75/498 | ఆమోదించడమైనది. |
| 76/499 | ఆమోదించడమైనది. |
| 77/500 | ఆమోదించడమైనది. |
| 78/501 | ఆమోదించడమైనది. |
| 79/502 | ఆమోదించడమైనది. |
| 80/503 | ఆమోదించడమైనది. |
| 81/504 | ప్రతిపాదన ఆమోదిస్తూ 14 శాతము లేఅవుట్ చార్జీలను తగ్గిస్తూ, గతములో చేసిన తీర్మానమును అమలు జరుపవలసినదిగా తీర్మానించడమైనది. |
| 83/506 | ఆఫీసు వారి ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 84/507 | ప్రభుత్వ జి.వోను రికార్డు చేయడమైనది. |
| 85/508 | ఆఫీసు వారి సూచనల ప్రకారము 3 నెలల వేతనము రూ.1,05,45,456/-లతోపాటు ఎరియర్సు 50 శాతము రూ.2,07,22,579/-లు మొత్తము రూ.3,12,68,035/-లు మంజూరు చేస్తూ తీర్మానించడమైనది. |
| 86/509 | ది.23-01-2019, స్థాయీ సంఘము వారి తీర్మానము నెంబరు: 54/621 ప్రకారము షార్టు టెండరు నోటీసు పిలిచి పనులు కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 87/510 | ఆమోదించడమైనది. |
| 88/511 | పదోన్నతులపై ఆఫీసు వారి చర్యలను ర్యాటిఫై చేస్తూ ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది. |
| 89/512 | ఆమోదించడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రం గం.4.15 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.